ఆంధ్రా సేఫ్ కంపెనీ
రం. - విజయవాడ-1
బ్రాంచీలు
ఏలూరు రోడ్ — విజయవాడ-2
మెయిన్ రోడ్ * చీరాల.
ఇనుప పెట్టెలు, భీరువాలు, ఆఫీసు ఫర్నిచరు, స్థిరదలగునవి... అనేక సంవత్సరముల అనుభవంతో తయారు చేసి ఇవ్వబడును.
నేడే సంప్రదించండి!

ఆంధ్రపత్రిక

30/577

Regd No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 195

శుక్రవారం 18-10-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కె. వీరంగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్ పరికరాల కర్మాగారం ఏర్పాటు

విమాన ఇంజన్ల తయారీకి కూడా

'ఫ్యాక్టరీ': కేంద్ర ప్రభుత్వ ఆలోచన

రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి రఘురామయ్య వెల్లడి

మద్రాసు, అక్టోబరు 17 :

రక్షణ పరికరాల ఉత్పత్తిమంత్రి శ్రీ కె. రఘురామయ్య రక్షణపరికరాల ఉత్పత్తికి ప్రైవేటు పరిశ్రమల సహకారము పొందే విషయంలో భారత ప్రభుత్వానికి సంకోచ మేమీ లేదని నిన్న ఇక్కడ చెప్పారు;

తమ గౌరవార్థము ఆంధ్ర వాణిజ్యమండలి ఏర్పాటుచేసిన సమావేశములో మాట్లాడుతూ విమాన ఇంజనులు, పరికరాలు తయారుచేసే కర్మాగారమును ఏర్పాటు చేయదలచినట్లు హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్ పరికరాల కర్మాగారమును స్థాపించినట్లు శ్రీ రఘురామయ్య వెల్లడించారు.

ఈ సందర్భములో శ్రీ రఘురామయ్య ఇలా అన్నారు : "ఏ దేశముగాని రక్షణ పరికరాల ఉత్పత్తి విషయంలో కేవలం ఆర్డినెన్సు ఫ్యాక్టరీలమీద ఆధారపడి వుండలేదు. ఎల్లకాలం విదేశాలమీద ఆధారపడకూడదు. దేశంలోనే ఉత్పత్తి చేసుకొనుటకు యత్నించాలి. మనవారు నేర్చులో ఏమీ తీసిపోరు.

ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు మరమ్మతు కేంద్రాలుగా ఏర్పడినాయి క్రమంగా అవి నిర్వహణ కేంద్రాలుగా మారాయి. వానిమీదనే ఆధారపడవలసి వచ్చింది. ఈ నాటికి నవీన యంత్రసరంజామాలు పూర్తిగా వున్నాయని చెప్పటానికి వీలులేదు. ఏ దేశముకూడా అన్ని ఆయుధాలను ఉత్పత్తిచేసుకోలేదు.

ఆర్డినెన్సు కర్మాగారాల్లో ఆయుధాల ఉత్పత్తి ఇటీవల సంవత్సరాలలో బాగా పెరిగింది. ఈ సంవత్సరము 100 కోట్ల వరకు వుండవచ్చును. తుపాకులను తయారు చేస్తే చాలు. విమానాలు, వాని పరికరాలు మొదలైనవి ఎన్నోవున్నాయి. భవిష్యత్‌వలె క్రానిక్కుమీద ఆధారపడి వుంది."

కొత్త కర్మాగారాల స్థాపనగూర్చి ప్రస్తావించి విదేశ సహకారం వున్నా లేకపోయినా ఎలెక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి కర్మాగారమును ఏర్పాటు చేయనున్నట్లు రక్షణ పరికరాల ఉత్పత్తి మంత్రి ప్రకటించారు. తిరుచిలో రైఫిల్ ఫాక్టరీ స్థాపిస్తున్నారని చెప్పారు.

రక్షణ పరిశ్రమల స్థాపనకు ప్రాంతీయాభిమానమునకు స్థానములేదని, భారత, పాకిస్తాన కొరకార్యాలు, విద్యుల్లాంటి లభ్యమును గమనించవలసి వుంటుందని శ్రీ రఘురామయ్య అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి లేదే స్వయం సంపూర్ణము వుండలేమని అత్యవసర పరిస్థితి లేనప్పుడు వాడకము పెన్నుపునను తయారు చేయుటకు వీలుగ రక్షణ పరిశ్రమల ఏర్పాటు జరగాలని శ్రీ రఘురామయ్య చెప్పారు. పరిపూర్ణమైన పారిశ్రామికాభివృద్ధి లేనిదే ఇది సాధ్యముగాదన్నారు.

సైనికుల ధైర్యస్థైర్యాలు చాలా ఉన్నత స్థాయిలో వున్నాయని అయినప్పటికి రక్షణను ఎల్లప్పుడు లోపము వుండదని ఆయన చెప్పారు.

ప్రారంభములో మండలి అధ్యక్షుడు శ్రీ పి. సంఘోజికా మంత్రికి స్వాగతము చెప్తూ రక్షణ స్థావరాలను రక్షణశాఖ కొనుగోలు వ్యవస్థను వికేంద్రీకరించాలని సూచించారు. తక్కువ శ్రమంగా జరిగి కొనుగోలును చెప్పింపులు త్వరగా జరిగే ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ పి. బ్రహ్మయ్య వందన సమర్పణ చేశారు.

ఫౌమాకు విస్తృత అధికారాలు

మరో సంవత్సరం పొడిగింపు

వియంటియేన్, అక్టోబరు 17 : లావోస్ పార్లమెంటు ప్రధాని శ్రీ పౌమాకు ఇచ్చివున్న విస్తృతాధికారాలను నిన్న మరో సంవత్సరం పాటు పొడిగించడానికి ఆమోదించింది.

అంటే శాంక్ 12 వెంపటు శ్రీ పౌమా డిక్రీలు వచ్చినతి పరిపాలన పాగించవచ్చు.

కలకత్తాలో బియ్యం గిడ్డంగి పైదోపిడి

ధరలు తగ్గించి అమ్మేందుకు ప్రభుత్వంతో వర్తకుల ఒప్పందం

కలకత్తా, అక్టోబర్ 17 :

ఉత్తర కలకత్తాలోని ఒక బియ్యపు గిడ్డంగిమీదికి దొంగిలాగా వెళ్ళి మణుగు బియ్యం 22 రూపాయలకు అమ్మనలసిందని కోరుతున్న ఒక పెద్దగుంపును పోలీసులు లాఠీచార్జితోనూ, బాష్పవాయుప్రయోగంతోనూ చెదరగొట్టారు.

ఈ సంఘటన రాత్రి జరిగింది. ఆ గుంపు గిడ్డంగిలో బొరబడి కావలివారిని కొట్టారు. పోలీసులపై రాళ్ళు సోడా బుడ్డీలు విరిచి వలితంగా ఆరడజనుమంది పోలీసులు గాయపడ్డారు.

దక్షిణకలకత్తాలోని బేహిలాలో ఒక గుంపు బియ్యపు బస్తాలతో వెడుతున్నవారిని అటకాయించి ఆ బస్తాలను ఎత్తుకు పోయారు. పోలీసులు ఆ గుంపుకు చెందినవారిని 7 గురిని అరెస్టుచేశారు. బియ్యపుబస్తాలు చాలావరకూ మళ్ళీ పట్టుబడ్డాయట.

పశ్చిమబెంగాల్ వర కులసంఘంవారు నిన్న మధ్యాహ్నంనుంచీ గిడ్డంగివద్ద మణుగు 35 రూపాయల చొప్పున బియ్యం అమ్మమన్నట్లు మైన్సు ప్రకటించారు. కాని ఆ వరకు పరాలలోని ప్రజ 22 రూపాయలకే మణుగు బియ్యం అమ్మాలని అడుగుతూ గిడ్డంగిని చుట్టుముట్టారట. మణుగుకు 35 రూపాయలధర ముఖ్యమంత్రి పి. సి. సేన్, వర్తక సంఘంవారూ కలసి నిర్ణయించినట్టిది. గిడ్డంగిదారు ఆ ధరకు తక్కువకు బియ్యం అమ్మటానికి నిరాకరించేటంతకి దౌర్జన్యం చెలరేగిందని పోలీసులుచెప్పారు. ఆ ప్రాంతంలో పరిస్థితి ఇంకా ఉద్రేకభరితంగానే వుందని పోలీసుగస్తీ ఏర్పాటు అయిందని కూడా పోలీసు వారు చెప్పారు.

బియ్యం అక్రమనిల్వలు 9 మంది అరెస్టు

అది ఇట్లావుండగా, అక్రమ బియ్యపునిల్వలను కనిపెట్టటానికి నగరం వివిధభాగాలలో పోలీసులు జరిపినదాడులవల్ల 800 బస్తాల బియ్యం పట్టుబడింది. ఈ సంబంధంలో 9 మందిని అరెస్టుచేశారు.

కేంద్ర ప్రభుత్వ హామీ

కనకదుర్గాపూజలవల్ల నిల్వయున్న బియ్యం కావాలిస్తే అన్నిబియ్యాన్ని కేంద్రం పరిష్కారచేయగలదని కేంద్ర ఆహార ఉపమంత్రి ఎ. ఎం. థామస్ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి హామీ ఇచ్చారు.

ఈ రాష్ట్రంలో ఆహార పరిస్థితిగురించి ముఖ్యమంత్రి సేన్, తదితరులు గత్రు లతో 2½ గంటలసేపు చర్చించినతర్వాత శ్రీ థామస్ ఈ విషయాన్ని పత్రికలవారికి తెలుపుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగులుకూడా అచ్చటలో పనిచేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ హామీ బియ్యపు వర్తకులలో కుదిరిన పెద్ద మనిషి ఒప్పందంవల్ల బియ్యం ధర తగ్గవచ్చునని శ్రీ సేన్ అన్నారు.

బియ్యపు వర్తకులు నిన్న ప్రాద్దున ముఖ్యమంత్రిని కలుసుకొన్నారనీ, కొంత తడవు వల్లబలు జరిగినమీదట, కొన్ని సందర్భాలలో కొంతవత్యం వచ్చినాసరే, బెంగాల్‌లోపండే బియ్యాన్ని మణుగు రూ.35 లకు చొప్పునా, ఇతర ప్రదేశాలనుంచి వచ్చిన బియ్యాన్ని మణుగు రూ.32 చొప్పున అమ్మటానికి వారు అంగీకరించారనీ అధికార ప్రకటన తెలియజేసింది.

రాష్ట్రంలో పలుచోట్ల గడచిన రెండు రోజులలోనూ బియ్యం ధర మణుగు రూ 40 లు దాటిపోయేటంతకి ప్రజలు వర్తకులపై ఒత్తిడితెచ్చి, రూ 35 లకు అమ్మేటట్లు చేశారు. అట్లా చాలాచోట్ల జరగటంతో వర్తకులు ధర తగ్గించటానికి సుముఖులైనారు.

ప్రజలు పూనుకొని ఏవో చేయకముందే ఇటువంటి ఒప్పందం ఎందుకు సాధ్యం కాలేదని అడుగగా, ముఖ్యమంత్రి ఇట్లా అన్నారు: "సేకరణద్వారా తగినంత సరుకు చేతులో వుంటుందన్న నమ్మకంవుంటేతప్ప ప్రభుత్వం ఏమీ చేయలేదు. బియ్యం కొంతవుంది. మణుకు ధర 40 రూపాయలు దాటిపోయేసరికి ఇక దుర్భరమైంది. ప్రజలు ఆగ్రహావేశులైనారు. వాడకందారుల ప్రతిఘటన అవసరమని మేమూ తెలుపుతూ వచ్చాము. అయితే ప్రతిఘటన అంటే దొంగిలాగా దోపిడీలూ కాదు.

ఫ్రాంకో-జర్మన్ అణుశక్తి రియాక్టర్లు

బాన్, అక్టోబర్ 17: శక్తివంతమైన అణు 'రియాక్టర్ల' నిర్మాణంలో ఫ్రాన్సు, జర్మనీలు కలసి పనిచేయటం పూర్తిగా శాంతి యుత ప్రయోజనాలు పొందటానేనని, రష్యా అందచేసిన అధికారపత్రికలు సమాధానంగా పశ్చిమ జర్మనీ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

ఈ ఒప్పందంపై రష్యా నిన్న ఫ్రాన్సు పశ్చిమ జర్మనీలోని తన రాయబారుల ద్వారా విరోధాలను లేవనెత్తింది. ఈ ఒప్పందం మూలంగా పశ్చిమ జర్మనీలో ప్రతీకార వాదులు అణ్వస్త్రాలు సంపాయించుకోవచ్చునని అనుమానిస్తున్నారు" అని రష్యా విదేశాంగశాఖ వ్యాఖ్యానించింది.

సోవియట్ రాజ్యాలమధ్య పెకింగ్ మిత్రభేదం

రష్యా పత్రికల విమర్శ: చైనా ప్రజను ఏకాటంలనుచేసే యత్నం

మాస్కో, అక్టోబరు 17 : **సోవియట్ రష్యాకు ఇతర సోషలిస్టు రాజ్యాలకు మధ్య తగాదాలు తెచ్చిపెట్టడానికి విరోధాన్ని సృష్టించడానికి చైనా ప్రయత్నం చేస్తున్నట్లు రష్యాపత్రికలు నేడు ఒక ఆరోపణచేశారు.**

25 మంది ఉపసంహరణ

గుంటూరు, అక్టోబరు 17: గుంటూరు పురపాలక సంఘానికి జరుగనున్న ఎన్నికలలో పోటీచేసేందుకు అభ్యర్థిత్వపత్రాలు దాఖలు చేసిన 152 మందిలో 25 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ముగ్గురి నామినేషన్లు తిరస్కరించబడినవి, పరిశీలనానంతరము ప్రకటించబడింది. ఫలితంగా పురపాలక సంఘము మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. సలామ్ పోటీ లేకుండా ఎన్నికయ్యే అవకాశ మేర్పడినది.

శ్రీమతి రామాయమ్మగారు

ఆదర్శ గృహిణి

ఆంధ్ర పితామహుని సంతాప ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 17: దేశోద్ధారక, విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారి సహధర్మచారిణియై దేశస్వాతంత్ర్యోద్యమములోను, ఆంధ్రఉద్యమములోను, అనేక ధర్మవితరణ కార్యములలోను తోడు నీడగా నిలచిన శ్రీ కాశీనాథుని రామాయమ్మగారు కీర్తిశేషులైనందుకు శాసనపరిషత్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు తమ సంతాపాన్ని వెల్లడిస్తున్నారు.

శ్రీ హనుమంతరావు ఇల్లా తెలిపారు:— "శ్రీమతి రామాయమ్మగారు మృతిచెందిన వార్త ఈ ఉదయము చూసి విచారము కలిగినది. దేశోద్ధారక విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు గారికి సతీమణియై అనేక అనేక సంఘ సంస్కరణ ఉద్యమములోను, ధర్మకార్యాల్లోను ఆమె వారికి యిచ్చిన ప్రోత్సాహము నిరుపమానమైనది. ఆమె వారికి సర్వరంగాల్లోనూ ఇచ్చిన సహకారము ప్రశంసనీయమైనది. ఆమె ఆత్మకు పరమాత్ముడు శాంతిని యిచ్చుగాక. వారి కుటుంబానికి నా గాఢ సంతాపాన్ని తెల్పుతున్నాను."

బెజవాడలో సంతాపం

బెజవాడ, అక్టోబరు 17 : దేశోద్ధారకుని ధర్మపత్ని శ్రీమతి రామాయమ్మగారి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ విజయవాడలోని సినిమాహాలుల యజమానులు మొదటి ఆట ప్రదర్శించరాదని నిర్ణయించారు. దర్గారకళా మందిరంలో అన్ని ఆటలను ఆపివేశారు.

దేశోద్ధారకుని ధర్మపత్ని శ్రీమతి రామాయమ్మ కాలధర్మం

బుధవారం రాత్రి కిన్నుమూత

మద్రాసు, అక్టోబర్ 17:

ఆంధ్రపత్రిక స్థాపకులు కీర్తిశేషులు దేశోద్ధారక, విశ్వదాత, కళాప్రపూర్ణ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి ధర్మపత్ని శ్రీమతి రామాయమ్మగారు బుధవారం రాత్రి 10.10 గంటలకు ఇక్కడ శివసాయుజ్యము పొందారు. వారి వయస్సు 85.

అవసాన సమయంలో వారి ఏకైక పుత్రిక శ్రీమతి కామాక్షమ్మగారు, అల్లుడు ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభూప్రసాద్‌గారు, మనుమలు రాధాకృష్ణ, నాగేశ్వరరావులు, మనుమరాండ్రు శ్రీమతి లీల, కుమారి నాగేశ్వరమ్మ, కుమారి రామాయమ్మ ఇతర బంధుమిత్రులు వారి దగ్గర వున్నారు.

వయోవృద్ధులు రామాయమ్మగారికి మంగళవారం సాయంకాలం హఠాత్తుగా సుస్తీ చేసింది. స్మారకం తప్పింది. బుధవారం రాత్రి పరమపదించేవరకు తిరిగి స్పృహ రాలేదు.

దేశోద్ధారకుని ధర్మపత్నిగా, ఆదర్శ గృహిణిగా, దానశీలిగా ప్రసిద్ధిచెందిన రామాయమ్మగారి జన్మస్థలం కృష్ణాజిల్లా బొమ్మలూరు. తండ్రి శ్రీ మల్లాప్రగడ వెంకటరత్నంగారు. తల్లి శ్రీమతి లక్ష్మమ్మ. వీరికి ముగ్గురు కుమార్తెలు. ఇద్దరు కుమార్తెలు. వీరిలో రామాయమ్మగారు ఒకరు. చిన్నతనాన తండ్రి గతించినందున మేనమామ కీర్తిశేషులు శ్రీ రెంటాల వెంకటనుబ్బారావుగారి ఇంట పెరిగారు. ఆంధ్ర, సంస్కృత, ఆంగ్ల భాషలను అభ్యసించారు. రామాయమ్మగారిని 1890 లో శ్రీ నాగేశ్వరరావు పంతులుగారికి ఇచ్చి మద్రాసులో వివాహం చేశారు. పంతులుగారు బొంబాయిలో అమృతాంజనం కంపెనీని స్థాపించిన తర్వాత ఆమె బొంబాయి వెళ్లారు. అక్కడ ఉన్న కాలంలో పంతులుగారికి సర్వవిధాలా చేదోడు వాదోడుగా ఉండి, మహారాష్ట్ర భాషలో కూడా కొంత ప్రవేశం సంపాదించారు.

1911లో బందరులో జరిగిన కృష్ణాజిల్లా మహాసభకు శ్రీమతి రామాయమ్మగారు అధ్యక్షత వహించారు.

పంతులుగారు తమ కార్యరంగాన్ని మద్రాసుకు మార్చిన తర్వాత, దేశోద్ధారకుని ప్రజాసేవా కార్యకలాపాలలోపాటు శ్రీమతి రామాయమ్మగారి అమృతహస్తంవల్ల కూడా "శ్రీ బాగ్" ఆంధ్రులందరూ పూర్ణమందిరంగా వెలసిల్లింది.

1923 లో పంతులుగారితో కలిసి కాశీ, రామేశ్వరం, హరిద్వారం మొదలైన అన్ని పుణ్యక్షేత్రాలు సందర్శించారు. దేశోద్ధారకుని సహధర్మచారిణిగా శ్రీమతి రామాయమ్మగారు పెక్కు సంస్థలకు దాతృత్వాలు చేశారు.

శ్రీమతి రామాయమ్మగారి మృతికి సంతాప సూచకంగా నేడు అమృతాంజనం కార్యాలయాన్ని మూసివేశారు.

అమృతాంజనం, ఆంధ్రపత్రిక కార్యాలయాల సిబ్బంది నేటి ఉదయం అన్నామలై నగర్‌లోని బంగళాకు వెళ్లి శ్రీమతి రామాయమ్మగారి భౌతికకాయానికి తమ శ్రద్ధాంజలిని సమర్పించారు.

అంత్యక్రియలు

నేటి మధ్యాహ్నం మైలాపూరులోని స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

'ఆయన విశ్వేశ్వరుడు: ఆమె అన్నపూర్ణ'

దేశోద్ధారకుని సతి శ్రీమతి రామాయమ్మ మృతికి రాష్ట్రప్రముఖుల సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 17 : "ఆంధ్రదేశానికి వెలుగు బారిచూపిన కాశీనాథుని నాగేశ్వరరావుగారికి అన్నివిధముల వారి వితరణ కార్యాల్లో చేదోడు వాదోడుగా వుంటూ భారత నారీమణులలో ఆదర్శ మహిళగా వున్న శ్రీమతి రామాయమ్మగారు కీర్తిశేషులైనందుకు నా గాఢ సంతాపాన్ని తెల్పుతున్నాను."అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు తెలియజేస్తున్నారు.

"ఆంధ్రదేశానికి వెలుగుదారి చూపిన కాశీనాథుని నాగేశ్వరరావు గారికి అన్నివిధముల వారి వితరణ కార్యాల్లో చేదోడు వాదోడుగా వుంటూ భారత నారీమణులలో ఆదర్శ మహిళగావున్న శ్రీమతి రామాయమ్మగారు కీర్తిశేషులైనందుకు నా గాఢ సంతాపాన్ని తెల్పుతున్నాను." అని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు తెలియజేస్తున్నారు.

శ్రీ వెంకట్రావు ఇల్లా అన్నారు: "ఆంధ్రదేశానికి నాగేశ్వరరావు పంతులుగారు యుగకర్త. ఆంధ్రపత్రికను బొంబాయిలో వారపత్రికగా పంతులుగారు ప్రారంభించినప్పటి నుండి వారు కీర్తిశేషులయ్యేవరకు రామాయమ్మగారు వారికి అన్నివిధాలా తోడ్పడుతూ వుండేవారు. తరువాత కూడా వారు అనేక గొప్ప దానాలు చేస్తూవచ్చారు. ఆమె భోజనము, అతిథులయిన ఆ దంపతులు చూపుచుండిన మర్యాద అపూర్వము. అన్నపూర్ణ, విశ్వనాథులవలె వీరు ఉభయులు అతిథి మర్యాద చేసేవారు. వీరి మృతి యెంతయో సంతాపకరము. వారి కుటుంబమునకు నా సానుభూతి తెలుపుచున్నాను."

ఆర్థిక మంత్రి

ఆర్థికశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇలా తెలియజేశారు:

"నాగేశ్వరరావుగారి సతీమణి శ్రీమతి రామాయమ్మగారు మృతి చెందినారన్న వార్త నాకు సంతాపమును కల్గించినది. నాగేశ్వరరావు పంతులుగారు దేశ స్వాతంత్ర్యోద్యమ అగ్రనాయకులలో ప్రధానులు. ఆంధ్రదేశములో ఏ ఉద్యమముగాని వారి సహాయము, ప్రోత్సాహములేనిదేముందుకు పోలేదు. అటువంటి మహామహునికి సహధర్మచారిణియై వారికి శ్రీమతి రామాయమ్మ అండగా వుండినారు వారి కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను."

రెవిన్యూ మంత్రి

రెవిన్యూమంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి ఇల్లా తెలియజేశారు. "నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్రదేశమునకు మార్గదర్శక జ్యోతినిచూపిన మహానాయకులు. వారి అడుగుజాడలలో నడిచి, వారికి అన్నివిధాల సహకారమిస్తూ, సహధర్మచారిణిగావున్న శ్రీమతి రామాయమ్మగారి మృతి నాకెంతో విచారాన్ని కలుగజేసినది. నాగేశ్వరరావుగారి కష్టసుఖాలలో ఆమె పాల్గొన్నది. వారి కుటుంబానికి నా గాఢ సంతాపాన్ని తెలియుతున్నాను."

బి. వి. సుబ్బారెడ్డి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శ్రీమతి రామాయమ్మగారి మృతికి తమ గాఢ సంతాపాన్ని తెలుపుతూ, దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు గారికి స్వాతంత్ర్యోద్యమములో, భాషాసేవలో, ధర్మకార్యములలో శ్రీమతి రామాయమ్మగారు అన్నివిధాల సహకారమునేసి ఆదర్శగృహిణిగా మెలగారని, వారిమృతి విచారకరమనీ, వారికుటుంబానికి తమ హృదయపూర్వక సానుభూతిని తెలుపుతున్నామని తెలియజేశారు.

ప్రజాపార్టీ కార్యదర్శి శ్రీ ఇ. భవాని ప్రసాద్ ఒక ప్రకటనచేస్తూ, ఆంధ్రోద్యమ పితామహులైన స్వాతంత్ర్యోద్యమ వీరులు అయిన నాగేశ్వరరావుగారి సతీమణి శ్రీమతి రామాయమ్మగారు అన్నివిధాల వారికి అగిన గృహిణియై ఆలరించారనీ, వారి మృతి తమకు అత్యంత సంతాపము కలుగజేసినదనీ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తున్నామని చెప్పారు.

అంతరిక్షంలో అణ్వాస్త్ర ప్రయోగాలపై నిషేధం

17 రాజ్యాల తీర్మానానికి సమితి ఆమోదం:

సమితికార్యాలయము (న్యూయార్కు), అక్టోబర్ 17 :

గ్రహశకలాలలో అణ్వస్త్రాలను ప్రయోగించరాదన్న సోవియట్, అమెరికన్ ప్రభుత్వాల వాగ్దానాలను సమితి సర్వప్రతినిధిసభ శాలూకు ప్రధాన రాజకీయసంఘం నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

అణ్వాయుధాలు, తదితర మారణాస్త్రాలనుంచి అంతరిక్షాన్ని పరిశుద్ధంగా వుంచటానికి ఈ రెండు అగ్రరాజ్యాలు చేసుకున్న ఈ ఒప్పందం, గత మూడు మాసాలలోను ఈ ఉభయుల మధ్య జరిగిన ప్రధానమైన ఒడంబడికలలో మూడవది.

అణ్వస్త్రాలను అంతరిక్షంనుంచి బహిష్కరించటానికి అమెరికా, సోవియట్ యూనియన్‌లు హామీలను సమీకరించేస్తూ 17 రాజ్యాలు ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానం 111 దేశాల సర్వప్రతినిధిసభకు పంపబడ్డది. సర్వప్రతినిధిసభ; యీ తీర్మానాన్ని నేడు ఆమోదిస్తుంది.

ఈ తీర్మానాన్ని అమెరికా, సోవియట్ యూనియన్లు నిన్న స్పైనేటులో కూడా చేసినట్టే, కొన్నాయి. బ్రిటన్, కెనడా, ఇటలీ, జపాన్, ఆస్ట్రేలియా, రుమేనియా, పెరూ, బ్రెజిలియాలు యీ ఒప్పందంవల్ల హర్షం ప్రకటిస్తూ ప్రకటనలు జారీచేశాయి.

చర్చ 40 నిమిషాల్లో పూర్తిఅయింది. సంఘం అధ్యక్షుడు శ్రీ సీ. దబ్లియు. ఏ. ప్రోమాన్ మాట్లాడ్తూ, యీతీర్మానాన్ని గురించి అందరూ ఎంతో ఆనందిస్తున్నారనీ, లాంఛనంగా ఓటు తీసుకోవటం అవసరమనీ అన్నారు. తరువాత సభ్యులందరూ ఆమోదసూచకంగా హర్షధ్వానాలు చేశారు.

17 మంది సమర్థసభ్యులుగల సమితి నిరాయుధీకరణసంఘం యీ తీర్మానాన్ని ప్రతిపాదించింది.

ఫ్రాన్స్ యీ సంధానాన్ని బహిష్కరిస్తూ అంతరిక్ష తీర్మాన ప్రతిపాదకవర్గంలో చేరటానికి నిరాకరించింది.

అంతరిక్షాన్ని ఆయుధపోటీనుంచి విముక్తం చేయవలసినదిగా ప్రపంచదేశాలకన్నిటికీ యీ తీర్మానం విజ్ఞప్తిచేసింది.

మొరాకో అల్జీరియా

యుద్ధవిరమణకు నిశ్చయం

యర్రాకేష్, అక్టోబరు 17: **మొరాకో-అల్జీరియాల మధ్య యుద్ధాలు జరకుండా ఆపడానికి అరికట్టడానికి ఉభయదేశాల ప్రతినిధులతోను సమిష్టి స్థానికసంఘాలను ఏర్పాటు చేయడానికి గతరాత్రి ఈ ఇరుదేశాల ప్రతినిధులు నిశ్చయించుకున్నారు.**

అల్జీరియా అధ్యక్షుడు శ్రీ బెన్‌బెల్లా, మొరాకోరాజు శ్రీ హస్సన్ ప్రతినిధులు దాదాపు 3 గంటలపాటు మంతనాలు జరిపిన అనంతరం ఇట్టి ఒప్పందం కుదిరినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

"ఈసంఘాలు స్థానికంగావున్న జనాభాతో సంప్రదిస్తూ, వ్యవహారక్షేత్రాలను పరిశీలిస్తూ, తగాదాలను పరిశీలిస్తూ వుంటాయని మొరాకో ప్రతినిధివర్గం నాయకుడు, హస్సన్‌రాజు మంత్రిమండలి డైరెక్టరు శ్రీ దౌగారి అన్నారు.

అల్జీరియా ప్రతినిధివర్గంనాయకుడు శ్రీ హామిద్‌యాజిద్ మాత్రం ఈ సంఘాల ఏర్పాటు సంధిని గూర్చి ప్రస్తావించలేదు. "శరత్రాతి మొరాకో సైనికులతో కలిసి చాలా పెద్దపనిని నిర్వహించాము" అనిమాత్రం అయన విలేకరులకు తెలియజేశారు.

ఈలోగా అల్జీరియా పార్లమెంటుసభ్యులు యుద్ధవిరమణకు పోవడానికి సన్నాహపడుతున్నారు. గతరాత్రి శ్రీ బెల్లా పార్లమెంటులో మాట్లాడుతూ "ప్రజలచే ఎన్నుకోబడినవారు అగ్రస్థానంలో వుండాలి"అంటూ విజ్ఞప్తిచేశారు. ఆ విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇప్పుడు ఆ పార్లమెంటుతో 77 మంది సభ్యులలోను 53 మంది స్వేచ్ఛకుదుర్తులు ధరించి అల్జీరియా – మొరాకో సరిహద్దులకు ప్రయాణ సన్నాహాలలో పడ్డారు.

టోక్యో, అక్టోబరు 16 : 'క్లోరోక్విన్' అనే చలిజ్వరం మందు కాన్సర్ వ్యాధిని అరికట్టడానికి గూడా పనిచేస్తున్నదని జపాను వైద్యులు కనిపెట్టినట్లు ఒక ప్రకటన వెలువడింది.

ఈ క్లోరోక్విన్‌ను ఇంజక్షన్ రూపంలో కాన్సర్ రోగికి రెండునెలలుగాని, అంతకన్నా ఎక్కువకాలం గాని ఎక్కిస్తే, ఆ కాన్సర్‌వల్ల కలిగే బాధ, నొప్పి, ఇంకా ఇతర లక్షణాలు—అన్నీ అంతరించిపోతాయని, తాము దీనిని ఇట్లా వాడి ఈ విషయం తెలుసుకున్నామని జపాన్ వైద్య శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు.

ఎస్.జి.ఎల్.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ అంతస్తు, దిన్‌షా వాచా రోడ్, బాంబే-1.

స్కైయిట్స్/మద్రాస్

L.S.S. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

పై నౌక ప్రయాణీకులతో సింగపూరు, పోర్టు స్టీవన్‌హాం మరియు పినాంగులనుండి నాగపట్టమునకు 21-10-63 ఉ॥ 7 గం॥ లకు మద్రాసునకు 22-10-63 ఉ॥ 7 గం॥ లకు వచ్చి చేరును. నౌక రేవు చేరగనే మద్రాసు ప్రయాణీకులు నార్తు క్వేలో దింపబడుదురు.

ఏజెంట్లు:

కే.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో

నం. 41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

* వర్గ ప్రకటనలు *

కావలెను

వేతనం 125 రూ॥ నుండి 220 రూ॥ జీతము గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC, S.S.L.C; H. S. C; and Matric Pass or fail (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను. 50N.P., లు M.O. పంపిన (పాస్పెక్టస్ పంపబడును. Principal, B. T. & T. T. College, 6/17 Line, Brodipet, Guntur-2,

నౌకకు రు. 150 మరియు ప్రయాణపు అలవెన్సులతోను, డిపో మేనేజర్లు, వారి వారి పట్టణాలలో నీలగిరి తేయాకు విక్రయం ఏర్పాటు చేయుటకు కావలెను. రిటైరయినవారు అర్హులు. కనీసం వారికి సమ్మతి అయ్యే స్టాకు క్రింద రు. 1000 డిపాజిటు చేయ శక్తిలేని వారు దరఖాస్తు చేయరాదు. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి. Victor Marshalls (India) Pvt., Ltd., 83, Mint Road, Fort, Bombay-1.

కనబడుటలేదు

గండవరపు కృష్ణారెడ్డికి :-నీవు పోయినది మొదలు మీ అమ్మ చాలా దిగులుపడివున్నది. నీవు లేకున్న మీ తల్లి జీవించదు. మీ వారందరు దిగులుపడివున్నారు. నిన్ను యెవ్వరు కేమి అనరు. వెంటనే బయల్దేరి రావలయును.

నాయుడు దశరథరామిరెడ్డి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ

కడప జిల్లాలోని గవర్నమెంటు డిపో, రాజంపేట (రైల్వేస్టేషన్ మరియు పోస్టు) వద్ద నున్న కర్రకము మరియు ఆరణముగుకు చెందిన 150 టన్నుల రెడ్ సాండర్స్ కలప (ట్రేకార్డ్ సెంటర్లకు) లభించగలవు. ఈ కలపకు సంబంధించిన మేలు రకమగును, సాధారణ రకంగను విభజించబడినది. యీ రకమునంతటినీ ఒకటిగా అమ్మగల పేరుపొందిన రెడ్ సాండర్సు వ్యాపారస్థులు చేయు యింపోర్టు ఎక్స్‌పోర్టు లైసెన్సుదారుల ద్వారా యీ కలపను యెగుమతి చేయ ఉద్దేశించడమైనది. ఈ విషయములో ఆసక్తిగలవారు పైన తెలియజేసిన డిపో ఇన్‌చార్జియైన రేంజి ఆఫీసర్, రాజంపేట వారిని కలుసుకొని కలపను తనిఖీ చేసికొనవచ్చును. పేలు వేసిన టెండర్లకు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, ఆంధ్రప్రదేశ్, సైఫాబాద్, హైదరాబాద్, జక్కన్ వారికి 1-11-63 వ తేదీన గాని, అంతకుముందుగా గాని అందునట్లు పంపుదుము, వారి ఏజన్సీద్వారా విదేశములకు యెగుమతి చేయుటకు పూర్తి యిచ్చగల కనీస మొత్తమును, నుదియు తమ కమీషను చార్జీలతో సహా వ్యాపారమును నడుపుటకు తమ షరతులును, నిబంధనలను తెలియజేయవలెను. ఇతరషరతుల వివరములు, టెండరుఫారములకై ఆసక్తిగల సంస్థలకు చెందినవారు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి వ్రాయవలెను.

(సం) పి. ఎస్. రావు,
చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు.



ఇటలీలో వయాంట్ అనకట్ట పగిలినందున జలప్రవాహంలో తుడిచి పెట్టుకుపోయిన లాంగ్‌రోనీ గ్రామంలో నామమాత్రంగా మిగిలిన చర్చి స్థంభం. —యు. పి. ఐ.]

క్రీడారంగం

ఉస్మానియాపై గెలచిన కలకత్తాకు ట్రాఫీ

విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ ఫైనల్ ఫలితం

గౌహతి, అక్టోబర్ 16: నేడిక్కడ అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయాలలో ఫుట్‌బాల్ టోర్నమెంటులపైనలులోకలకత్తా ఉస్మానియాను 4-1 గోలులతో ఓడించి అనుతాష్ మెమోరియల్ ట్రాఫీ చేబట్టింది.

విరామసమయానికి కలకత్తా 3-0 గోలులతో ఆధిక్యత వహించివున్నది.

రెండవభాగంలో ఉస్మానియా ఆటగాడు అన్జల్ ఒక్కగోలు కొట్టారు.

కలకత్తా టీములో ఎస్. ఘటక్, ఎస్. సర్కార్ చెరో ఒకగోలు, ఏ. చక్రవర్తి రెండు గోలులూ సాధించారు.

విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్
తెలుగు విశ్వవిద్యాలయాల పోటీ

అణ్ణామలైనగర్, అక్టోబర్ 16: 1963-64 సంవత్సరం దక్షిణ మండల అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ టోర్నమెంటు అణ్ణామలై యూనివర్సిటీ ఆటస్థలంలో నవంబర్ 23 వ తేదీనుంచి 26 వ తేదీవరకు జరుగుతుంది.

ఆంధ్ర, ఉస్మానియా, శ్రీ వేంకటేశ్వర మొదలైన 13 విశ్వవిద్యాలయాలు పోటీ చేస్తవి.

23 వ తేదిన ఆంధ్ర నాగపూర్, ఉస్మానియా, శ్రీ వేంకటేశ్వర టీముల మధ్య పోటీలు జరుగుతవి.

రైల్వేస్‌కు తిరిగి వాటర్‌పోలో టైటిల్

బొంబాయి, అక్టోబర్ 16: మొన్న నిక్కడ జరిగిన 'లంకా ఛాంపియన్‌షిప్' పోటీలలో రైల్వేస్ వాటర్‌పోలో (నీటి 'ఫుట్‌బాల్') ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకొన్నది.

కడపటి రవుండ్‌లో రైల్వేస్ బెంగాల్‌ను 6-4 గోలులతో ఓడించారు.

మహమ్మడన్స్, మైసూర్ పోటీ "డ్రా"
ఢిల్లీ ఫుట్‌బాల్ పోటీ ఫలితం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: నేడిక్కడ సి. సి. ఎం. ఫుట్‌బాల్ టోర్నమెంటు క్వార్టర్ ఫైనలులో కలకత్తా జట్టు మహమ్మడన్ స్పోర్టింగ్, మైసూర్ ఎలెవన్ సమఉజ్జీ అయినవి.

రెండుటీములు చెరి మూడు గోలులు కొట్టినవి.

విరామసమయానికి మహమ్మడన్ స్పోర్టింగ్ 0-2 గోలులతో వెనుకబడివున్నది.

టోకియో క్రీడాసప్తాహ సమాప్తి

టోకియో, అక్టోబర్ 16: వారంరోజుల పాటు యిక్కడ జరిగిన అంతర్జాతీయ క్రీడోత్సవం నేటిరాత్రితో సమాప్తమైంది.

వర్షిమజర్మనీ పెక్కు క్రీడలలో ప్రథమ స్థానం వహించింది. నేడు ఫుట్‌బాల్, వాటర్ ఛాంపియన్‌షిప్‌లను చేబట్టింది.

హిందీప్రచారసభ (హైదరాబాదు):

ఉత్తమ, విశారద పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబర్ 16: హిందీ ప్రచారసభ, హైదరాబాద్ వారు 1963 ఆగస్టులో నిర్వహించిన పరీక్షలలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ప్యాసయినారు:

ఉత్తమ పరీక్ష

ప్రతిభతో ప్యాసయినవారి నంబర్లు, పేర్లు : 2060 కుమారి ఎలిజబెత్, 2662 శ్రీ శ్రీకాంత్ హార్డికర్, 1037 శ్రీ పి. శిష్టయ్య, 2371 కుమారి శోభారాణి శ్రీ వత్సవా.

మొదటి తరగతి : 153 534 1037 1464 68 70 2042 50 51 60 61 94 280 84 335 71 619 62.

రెండవ తరగతి : 26 34 35 66 73 75 89 91 99 104 05 11 19 23 28 43 45 46 51 52 55 57 95 203 04 05 06 13 17 33 46 50 51 52 57 58 60 61 62 63 67 72 76 80 87 290 97 98 308 19 28 36 38 40 42 44 46 47 48 50 51 53 54 58 60 63 76 77 83 86 87 88 89 94 400 04 05 27 68 70 83 84 529 33 35 38 39 603 06 08 09 26 33 57 59 64 68 83 85 87 88 89 95 723 28 39 44 64 68 73 80 91 804 06 72 78 85 91 99 900 02 05 18 24 25 56 60 1000 10 12 13 14 18 20 27 28 29 31 41 43 44 63 64 65 67 70 72 87 1110 16 26 27 34 41 89 90 1203 10 26 40 88 99 1301 44 57 65 67 77 97 1402 03 04 15 17 27 53 61 62 69 78 80 90 92 96 97 98 1503 07 09 10 11 12 57 73 79 1636 80 83 91 1739 40 47 61 63 71 76 82 96 1801 06 07 10 12 13 18 21 22 34 47 63 68 90 1931 34 53 57 69 74 2013 23 27 36 38 41 43 47 48 53 55 56 62 63 64 65 70 83 91 2102 07 08 09 10 14 17 19 22 26 29 30 32 41 48 49 50 63 76 90 91 96 2223 25 49 56 62 72 74 78 81 83 87 93 94 97 98 2305 08 09 10 12 15 23 26 28 34 36 45 47 59 92 94 95 96 97 98 2400 41 46 50 54 60 71 72 73 76 96 2500 11 12 16 19 21 26 27 28 60 63 64 66 69 71 99 2600 14 15 16 17 18 23 30 38 39 45 46 47 59 63 67 85 717 40 49 60 62 65 69 70 85 90 2801 03 07 58 59 61 62 65 72 74 75 81 86 909 27 44 45 50.

మూడవ తరగతి : 1 2 9 12 16 19 20 21 22 23 24 25 27 28 31 33 36 37 40 42 43 45 49 51 53 56 57 58 61 63 64 69 70 74 76 78 80 84 86 87 88 96 95 97 98 100 3 7 8 10 12 13 14 15 16 18 21 24 25 26 29 31 32 33 34 35 36 37 38 39 40 41 42 58 59 60 61 63 65 94 96 97 98 200 02 07 09 11 12 14 15 16 18 19 20 21 22 23 24 25 26 31 32 34 35 36 37 38 39 41 42 48 53 55 56 59 64 66 68 71 77 78 81 83 88 89 91 92 93 95 99 300 03 04 05 09 10 14 18 20 23 25 27 29 32 39 43 49 52 55 59 62 65 66 68 74 75 78 79 80 81 82 85 92 93 95 97 98 99 401 02 03 08 11 12 29 30 31 33 36 44 47 49 50 51 52 54 55 59 60 62 66 67 69 71 72 75 76 78 87 88 89 91 92 93 98 99 500 01 04 05 07 08 12 14 16 23 24 25 32 47 54 56 60 64 65 66 67 82 85 86 87 95 600 02 04 05 10 15 16 24 39 40 41 42 43 44 45 46 47 49 50 51 55 56 61 62 63 69 70 71 72 76 80 81 86 90 91 92 97 98 703 05 08 11 12 13 17 19 20 22 24 26 31 33 36 37 38 40 41 43 45 46 47 48 49 50 54 55 63 65 66 67 69 71 75 76 77 79 81 84 85 86 87 88 89 90 92 93 94 95 96 97 800 01 03 05 22 24 25 26 27 31 34 35 39 43 49 51 52 53 54 56 62 63 66 67 68 69 71 73 74 75 76 79 80 81 82 83 86 87 89 90 94 95 98 901 06 07 08 09 10 16 19 20 22 23 28 29 30 31 35 36 39 40 41 42 43 44 45 46 47 48 50 51 52 53 54 55 57 58 59 64 74 76 77 78 79 85 85 88 89 90 91 94 96 97 1000 03 04 06 07 08 15 21 22 24 25 26 30 32 33 34 35 36 40 42 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 60 61 62 66 69 71 75 79 81 82 89 93 94 96 97 98 1100 02 03 04 05 06 07 08 09 11 12 13 14 15 17 19 22 24 25 28 30 32 35 36 37 44 46 47 48 50 51 52 53 54 55 60 61 62 63 64 72 82 83 87 88 91 92 93 94 97 98 99 1207 15 17 21 24 27 28 29 30 33 35 36 43 45 46 47 50 51 62 63 65 66 68 69 71 72 74 75 77 78 81 82 84 85 86 87 97 98 1300 02 03 09 10 15 17 21 22 23 24 25 31 32 33 39 41 45 49 50 52 53 59 60 61 62 63 64 66 69 72 74 78 86 87 88 89 93 95 96 99 1400 01 05 08 10 11 12 13 14 16 23 26 28 29 31 35 43 44 54 55 60 65 67 71 72 73 74 76 77 79 82 84 87 88 89 93 99 1500 01 02 04 05 06 08 13 15 16 59 60 67 68 70 71 74 75 77 78 80 81 82 83 84 85 86 87 89 91 92 94 96 97 98 1600 01 02 03 06 10 11 12 14 15 17 18 24 29 30 31 32 33 34 35 37 40 56 58 60 65 68 69 76 78 79 81 82 84 85 86 87 88 89 90 97 98 99 1700 02 03 04 13 14 19 20 22 24 25 30 33 34 42 45 46 50 51 52 54 55 58 62 64 65 66 68 69 70 72 74 75 77 78 79 91 92 93 97 98 1804 05 08 09 14 15 25 26 27 28 35 36 38 41 42 44 48 49 54 56 59 62 64 67 70 77 78 83 85 87 88 91 92 93 94 95 96 97 98 99 1901 02 04 05 07 10 11 14 15 17 19 21 22 23 24 27 28 32 33 36 37 39 41 45 54 55 62 65 66 67 68 70 72 77 78 79 80 83 85 87 88 89 92 93 99 2000 01 02 03 08 16 18 24 25 26 28 29 31 32 33 35 37 39 40 46 49 52 54 59 66 67 69 71 72 73 74 75 76 77 81 84 85 86 87 88 89 90 92 93 96 97 2100 04 05 06 11 12 15 18 20 21 23 27 28 31 34 36 37 38 39 40 42 43 46 54 55 58 62 64 65 68 72 73 74 78 79 80 81 83 88 92 94 97 99 2201 12 14 15 20 24 28 29 30 32 33 38 39 44 45 47 48 50 54 55 57 59 61 63 65 66 67 73 75 76 79 82 85 86 88 90 91 92 99 2302 07 11 13 16 19 21 22 24 25 33 38 40 43 46 50 57 61 62 63 65 70 73 74 76 77 80 82 85 89 90 91 99 2401 09 11 14 15 22 23 24 25 26 27 28 30 37 38 40 43 49 51 52 57 58 59 61 62 63 64 65 66 67 68 70 74 75 77 78 79 80 83 86 87 91 95 97 98 99 2501 02 04 06 09 10 13 17 20 24 25 29 30 31 32 33 35 38 39 41 42 44 50 51 52 54 55 57 62 65 68 70 72 76 78 79 81 82 85 86 87 92 94 96 98 2603 04 05 07 08 10 11 21 26 27 28 31 32 33 34 35 36 40 41 50 54 55 56 57 58 60 64 65 66 69 70 73 78 79 83 87 88 89 93 94 2703 04 05 16 18 19 33 34 35 36 38 39 41 42 51 57 61 63 64 66 67 68 71 72 73 77 78 79 80 81 82 83 84 86 87 88 89 93 95 98 99 2805 08 10 11 13 16 23 25 27 31 35 37 55 60 63 66 68 69 70 73 76 78 79 82 87 88 89 92 94 96 97 98 2900 08 10 15 16 17 21 22 23 25 26 28 32 34 35 37 38 39 40 41 46 48 53 62 63 67.

షరా : మదనూరు కేంద్రం ఫలితాన్ని నిలిపి ఉంచారు.

'విశారద' పరీక్ష

ప్రతిభావంతముగా ప్యాసయినవారి నంబర్లు, పేర్లు :—

1204 కుమారి ఎం. కె. మరియం, 1349 కుమారి వాఘుటేమే దనే, 1213 కుమారి సి. ఎం. సునంద.

మొదటి తరగతి : 1204 13 58 1349 1471.

రెండవ తరగతి :7 11 13 14 19 20 21 25 28 29 53 60 79 86 92 93 99 108 12 22 70 71 84 85 86 247 56 79 80 366 90 402 14 36 40 45 47 48 76 79 82 85 86 521 34 56 71 72 76 628 47 54 66 88 91 92 99 700 23 929 30 55 57 63 64 65 66 72 77 78 79 1001 10 11 16 21 22 23 26 32 50 52 53 58 59 60 62 79 80 81 82 84 88 92 93 1101 02 03 27 39 42 46 69 72 73 74 75 77 80 85 90 97 1200 02 05 10 16 17 24 29 30 32 37 39 42 43 47 49 51 52 60 61 62 66 69 71 72 73 75 76 93 94 1304 07 33 34 36 42 67 72 76 80 84 87 94 1400 02 05 55 62 87 94 1510 45 59 80 86 1608 18 19 20 35 46 51 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 73 74.

మూడవ తరగతి : 4 6 8 9 12 15 17 18 22 23 24 27 33 34 36 37 38 45 47 49 51 54 56 58 67 71 80 81 82 84 85 87 97 102 04 06 09 10 11 18 23 24 27 61 62 63 65 66 67 68 76 80 83 95 96 99 202 07 15 20 22 23 28 30 33 38 41 42 43 45 46 48 50 51 52 55 57 63 64 65 66 67 68 72 76 77 82 83 86 90 91 92 93 94 95 98 300 01 02 03 04 05 06 08 09 10 11 14 15 17 19 22 23 26 29 30 31 33 34 35 37 40 41 42 43 44 63 71 73 82 85 86 91 92 93 94 404 08 16 18 24 27 33 35 37 38 39 41 49 72 73 75 80 83 84 90 503 05 06 10 17 18 20 22 26 28 35 46 50 53 58 62 63 64 74 82 83 84 85 86 87 89 95 605 06 22 24 34 39 44 48 55 56 62 63 64 65 69 71 80 81 83 84 85 93 701 02 12 14 15 18 19 21 22 24 25 26 27 28 33 34 39 40 41 44 45 47 48 52 54 55 803 09 19 20 21 22 23 24 26 28 32 33 36 44 46 48 49 50 51 55 57 58 59 62 68 77 79 84 85 86 87 88 92 93 97 908 12 13 14 21 24 25 26 27 28 31 35 36 38 39 44 45 48 50 51 58 59 61 68 69 73 76 80 81 96 1003 05 07 12 13 14 15 19 25 27 29 33 35 36 38 39 40 54 56 61 63 64 65 66 73 78 83 85 86 87 89 90 91 94 1104 05 06 08 09 35 44 49 52 53 54 56 57 58 59 61 63 65 66 76 79 82 84 86 89 92 95 98 99 1206 08 09 15 18 21 22 23 25 26 28 31 36 38 40 45 53 54 56 67 68 80 81 84 85 96 97 1300 06 09 11 12 14 16 19 20 21 22 24 29 32 35 37 39 44 47 50 51 54 55 57 60 63 64 65 66 68 69 73 74 75 77 81 82 83 86 88 89 90 93 1401 03 13 14 15 26 32 52 53 56 58 64 65 67 68 77 82 83 91 92 93 95 1503 05 06 08 11 12 15 18 19 20 24 27 30 37 39 40 41 42 43 46 47 68 69 74 77 81 87 94 95 1621 24 25 26 27 28 29 30 32 34 37 39 41 42 44 45 71 72 79 80 81.

షరా : మదనూరు కేంద్రం ఫలితాన్ని నిలిపి ఉంచారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శనివారం అక్టోబరు 19

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 (విజయవాడనుండి రిలే) 7-30 బృందగానం 7-45 భక్తి సంగీత: భాగీరథ శర్మ బృందం 8-15 విజయవాడ వలె 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 రేడియో కళాశాల 1-30 లలిత సంగీతము 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె.

3-30 పిల్లల కార్యక్రమము 4-00 (ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 కార్యక్రమము 7-15 ఖవ్వాలి 7-25 (శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-30 బి వలె 7-40 చిత్రసీమ 8-00 (ఉర్దూ) (వనంగం 8-10 బి వలె 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 (ఢిల్లీనుండి రిలే) 8-50 పరిచయనక్షత్రం 8-55 ప్రస్తుతాంశం (ఆంగ్లం) 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-05 (ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

(హైదరాబాద్ మాత్రమే)

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎవలె 7-45 (ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ వలె 9-00 వాతావరణ సూచన.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె 2-00 హిందీ భజనామృత్ 2-30 (ప్రసార సమాప్తి 3-30 ఎ వలె 4-00 (ప్రసార సమాప్తి.

60.12 మీటర్లు

సా॥ 6-00 ఎవలె 6-20 గ్రామస్థులకార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్య. 7-30 (వనంగం (విజయవాడనుండి రిలే) 7-40 ఎ వలె 8-00 వాద్యగోష్ఠి 8-00 రాగ లక్షణం 8-30 ఎ వలె 9-15 భారతదేశం చైనా భాతం 9-25 వి రామ సంగీతం 9-30 ఎవలె 11-05 (ప్రసార జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ 6-30 శుభోదయం 6-35 (ప్రసార విశేషాలు 6-45 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం. 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందం 8-15 దేశభక్తిగీతాలు 8-30 శిర్కాళి ఎస్. గోవిందరాజన్ 9-00 (ప్రసార సమాప్తి.

మ. 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 భారతదేశం - చైనాభాతం 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన 3-0 (ప్రసార సమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 (ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-40 గానమధ 7-45 ఆంగ్ల ప్రసంగం 8-00 కల్పలత, (శ్రోతలు కోరిన పాటలు 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటిముఖ్యాంశాలు 9-15 భారతదేశం - చైనాభాతం 9-25 పల్లెపాట 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-05 (ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటరు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 స్వాతి తిరునాళ్ 7-00 అరుల్‌వాక్కు మత్రగంథ పఠనం, 7-05 వాద్య సంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ, 7-15 త. వా. 7-30 తిరువేంద్రం ఎల్. ఎస్. మణి 8-00 మధుర గీతం 8-15 (ప్రసార సమాప్తి

మ॥ 1-00 కదంబం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన. 2-00 త. వా. 2-10 వాద్య గోష్ఠి 2-25 బెజవాడ వినాయకరావుచౌదరి 3-00 (ప్రసార సమాప్తి

సా॥ 5-30 వేణువు: నిలయవిద్వాంసుడు 6-05 (ప్రాంతీయ శెయిదిగల్ 6-15 శెయిది కురిప్పగల్ 6-20 గ్రామస్థులకు (తిరువినుండి రిలే) 7-15 త, వా. 7-30 గౌరి కుప్పస్వామి టి. కేశవులు: వయొలిన్ 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-50 వీణ, వేణువు: నిలయవిద్వాంసులు 9-00 చిత్ర గానం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 (ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 సుప్రభాతం దేవీస్తోత్రం 7-30 ఎ వలె 8-15 (ప్రసార సమాప్తి.

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 1-00 ఎ వలె 1-40 గీతమంజరి 2-00 (ప్రసార సమాప్తి.

3-30 ముత్తుక్కుమీయిళ్ పిల్లలకు 4-20 పిల్లలకు 5-00 (ప్రసార సమాప్తి.

(211.3 మీ 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 వేణువు: నిలయవిద్వాంసుడు 7-15 సంగీత మాల 7-30 తమిళ సంగీతనాటిక 8-00 తిరుచ్చివలె 8-30 ఎ వలె 8-55 నేటి ప్రస్తుతాంశం 9-15 భారతదేశం చైనా భూతము 9-30 (ఆంగ్లం) ప్రసంగం 9-40 విరామ సంగీతం 9-45 పాశ్చాత్య సంగీతం 11-05 (ప్రసార సమాప్తి.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, అక్టోబరు 17: నేడు 'అమావాస్య' అయినందున మార్కెట్ కుశలవు.

వెండిమార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 17: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ట్ నంబరు 4890.

1. వెండి 1 కిలోగ్రాము రు. 230-00
2. వెండి 10 గ్రాములు రు. 2-35

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 17:

వెండి కిలోగ్రాం	రు. 240.00
వెండి (చిల్లరధర) (10 గ్రాములురు.	2.45

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రెడిరు	177.00

వేరుశెనగ పిండి

72 కిలోగ్రాముల బస్తా) రు.	29.00

ఆముదం

(100 కిలో గ్రాం) తిరుచిరాపల్లి రు.	142

వేరుశెనగ కాయలు

మేలురకం పంట 80 కిలోగ్రాం)	
శీతాకాలపు పంట	72-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)	
క్విలన్ యం. యస్.	రు. 51-50
అరోన్	రు. 50.75
రాజా	రు. 50.75

న్యూయార్క్ పత్తిమార్కెట్

న్యూయార్కు, అక్టోబరు 16: డిశంబర్ వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి :

ప్రారంభం ధర	33.25
ముగింపు ధర	33.25

ఎలుకూరు పంచాయతీ అధ్యక్షునిపై ఒత్తిడి

హైదరాబాద్, అక్టోబర్ 16: కొత్తగూడెమునకు 16 మైళ్లలోని ఎలుకూరు పంచాయతీ అధ్యక్షునిని సంగళవారం రాత్రి కాల్చి చంపివేసినట్లు ఇక్కడికి అందిన వర్తమానముద్వారా తెలుస్తున్నది. ఇతర వివరాలేమీ తెలియలేదు. పోలీసులు వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు.

భారత్-నేపాల్ సోదర సంబంధం

లండన్లో తులసీగిరి విశదీకరణ: చైనా చేసే సహాయంతో సర్దుబాట్లకు అవకాశం

లండన్, అక్టోబరు 16: భారత్ నేపాల్ దేశాలమధ్యసంబంధం సోదర సంబంధమనీ, అప్పుడప్పుడు అభిప్రాయభేదాలు కలిగినాగాని తాము సోదరులవలెనే సర్దుబాటు చేసుకొంటారనీ నేపాల్ (ప్రధాని డాక్టర్ తులసీగిరి అన్నారు.

స్థానిక ఇండియన్ సోషన్‌క్లబ్బు వారు శ్రీ గిరి గౌరవార్థం విందుచేశారు. ఆ సందర్భంలోనే (ప్రసంగిస్తూ ఆయన ఈ మాట అన్నారు. నేపాలుకు బ్రిటన్ (ప్రభృతి దేశాల నుంచి లభించిన సహాయానికి ధన్యవాదాలు తెలుపుతూ భారతదేశం చేసిన సహాయానికి లాంఛనంగా ధన్యవాదాలు తెలుప నవిలేదనీ, సోదరులలో ఒకరినుంచి సహాయంపొందేహక్కు మరొకరికి పుట్టుందనీ ఆయన అన్నారట.

శ్రీ గిరితర్వాత (పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ భారతదేశంతో నేపాలు సంబంధాలు చాలా సమరసంగా వున్నాయన్నారు. జనరల్ సుబర్న భారతదేశాన్ని స్థావరంగా చేసుకొని నేపాల్ వ్యతిరేక ద్యమం సాగించినప్పుడు కొన్ని ఆపోహలు కలిగినా, ఆ ఉద్యమం ఆగిపోయిన దరిమిలాను ఉభయదేశాలమధ్య సంబంధాలు అత్యంత స్నేహయుతమయినవని ఆయన అన్నారు.

భాషాశకంగా, వాణిజ్యశకంగా, మతపరంగా, సాంస్కృతికంగా రెండు దేశాలూ గాఢమైన అనుబంధం కలిగివున్నవనీ, ఉభయదేశాల ఆశయాలూ, ఆదర్శాలూ ఒక్కటేనని, కనుక వాటిమధ్య సంఘర్షణకు తావులేదని కూడా శ్రీ గిరి అన్నారు.

చైనా భారతదేశాల సరిహద్దు తగాదాపట్ల నేపాల్ పత్రికలు చైనాభిరుచిని అడుగగా, నేపాల్ పత్రికలు చాలభాగం భారతదేశవాదాన్నే బలపరిచినవని శ్రీ గిరి అన్నారు.

చైనా సహాయంలో సర్దుబాట్లు

చైనా నేపాలుకు చేయబూనికి ఒప్పుకొన్న సహాయంలో కొద్ది సర్దుబాట్లు జరుగుతున్నవనీ, సిమెంటు ఫ్యాక్టరీ విరమించుకో బడుతుందనీ, కాగితపు ఫ్యాక్టరీ ఉత్పత్తి స్థాయి తగ్గుతుందనీ, ఆరిత్యా మిగిలేడబ్బు బహుశా జలవిద్యుత్ (ప్రాజెక్టులకు వినియోగం కావచ్చునని శ్రీ గిరి అన్నారు.

హిందూస్తాన్ లివర్ లిమిటెడ్

వాటాకు 60 పైసలు తాత్కాలిక డివిడెండు

మద్రాస్, అక్టోబరు 17: నిన్న మినహాయింపుకు లోబడి హిందూస్తాన్ లివర్ 1963 సంవత్సరానికి వాటాకు 60 నయాపైసలు డివిడెండును (ప్రకటించింది. ఈ డివిడెండును నవంబరు 5 వ తేదీన వ్యాపారము ముగిసే సమయానికి రిజిస్టరు అయిన వాటాదారులకు నవంబరు 12 వ తేదీన చెల్లిస్తారు. అధిక లాభాల పన్నుభారము పడినప్పటికీ ఈ సంవత్సరము డివిడెండు గతసారటి స్థాయిలోనే వుంచుటకు యత్నిస్తున్నారు. నిరుడు పన్ను మినహాయింపుకు లోబడి వాటాకు రు 1.20 నయాపైసలు డివిడెండు చెల్లించబడింది.

ఆంధ్రప్రదేశ్ (ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము (ప్రాజెక్టు, శ్రీశైలము

టెండరు నోటీసు నెం. 14/63-64

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు యస్. ఎస్. ఫారములో శ్రీశైలము (ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే శ్రీశైలములో వారి కార్యాలయమునందు 27-11-63 తేది సా॥ 4-0 గంటలవరకు పుచ్చుకొనబడును.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు	అదనపు ధరావత్తు	టెండరు ఫారముల ఖరీదు	కంట్రాక్టు కాల పరిమితి
1.	శ్రీశైలము (ప్రాజెక్టుదాము పునాది (త్రవ్వటము. (ఎ) బ్లాకు నెం. 20 (బి) బ్లాకు నెం. 21 (సి) బ్లాకు నెం. 22 (డి) బ్లాకు నెం. 23	రు. 24

'64-65 లో రాష్ట్రాలలో అభివృద్ధికి 850 కోట్లు

ఇప్పటికంటె 100 కోట్లు అదనపు వ్యయం: ఆంధ్రకు నిధులను సమకూర్చుకొనడంపై సలహా

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:- 1964-65 లో వివిధరాష్ట్రాల అభివృద్ధికార్యక్రమాలపై 850 కోట్ల రూపాయలవరకు వెచ్చించడానికి పథకాలు రూపొందించబడినవి. ఈ సంవత్సరంలోకంటె వచ్చే ఏడు దాదాపు 100 కోట్ల రూపాయల అధికవ్యయం జరుగగలదు.

వచ్చే సంవత్సరం అనగా తృతీయ ప్రణాళికలోని నాల్గవ సంవత్సరంలో—రాష్ట్రాలను కేంద్రంనుంచి 500 కోట్ల రూపాయలవరకు సహాయం లభించవచ్చునని తెలుస్తున్నది. తక్కిన 350 కోట్ల రూపాయలను రాష్ట్రాలే స్వయంగా సమకూర్చుకోవలసి వుంటుంది.

వస్తువుల వసూళ్ళకు, ప్రణాళికను సంబంధించని ఇతర కార్యక్రమాల నిర్వహణలో పొదుపునకు, ప్రభుత్వ నిర్వహణలో ఖర్చుల తగ్గింపునకు మరింత క్రమపడవలసిన, వృద్ధి చూపవలసిన అగత్యాన్ని విశదీకరిస్తూ ప్రణాళిక సంఘం తాత్కాలిక ఉపాధ్యక్షుడు శ్రీ సి.ఎమ్. త్రివేది రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒకలేఖ వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్‌కు సలహా

ప్రణాళికలోని అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశించిన మొత్తాలులేని రాష్ట్రాలు వాటిని సంపాదించుకొనేందుకు సర్వశక్తులు కేంద్రీకరించాలని హితవు చెప్పబడింది. ఆంధ్రప్రదేశ్, అస్సాం, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్‌లకు ఇట్టి సలహాలు అందినవి.

మద్రాసు, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్ పశ్చిమ బెంగాల్‌లలో నిధుల వృద్ధికి తగినన్ని చర్యలు తీసుకోబడినట్లు తెలుస్తున్నది. వాటికి 1964-65 లో కేంద్రం నుంచి సహాయం వృద్ధిపొందగలదు.

ఈ విధంగా ప్రణాళికను పూర్తిగా అమలు పరచేందుకు అవకాశం లభించగలదని తాను నమ్ముతున్నట్లు శ్రీ త్రివేది తెలియజేశారు. అయినా ఆ రాష్ట్రాలుకూడా నిధుల సంపాదనకు యింకా కృషిచేసి సాధ్యమైతే అధిక లక్ష్యాలను ఆశించాలని సలహా యిచ్చారు.

వ్యవసాయంపట్ల అలక్ష్యం

కొన్ని రాష్ట్రాలలో వ్యవసాయానికి సహకారి శాఖలకు తగినంత ఆర్థిక వనతి చూడక పోవడం విషయమై శ్రీ త్రివేది ప్రస్తావించి, 1964-65 ప్రణాళికలో ఇట్టిది జరగరాదని స్పష్టం చేశారు.

విశాఖ నౌకానిర్మాణ కేంద్రానికి ఉక్కుసప్లై

3 నెలల్లో 228 టన్నులు మాత్రమే!

(స్వకీయ విశేషము)

విశాఖపట్నం, అక్టోబర్ 17: జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో స్థానిక హిందూస్తాన్ నౌకానిర్మాణ కేంద్రానికి 1200 టన్నుల ఉక్కుకు సప్లయ్‌చేస్తామని హామీ యిచ్చివున్నారు. కాని సెప్టెంబర్ ఆఖరుకు నౌకానిర్మాణ కేంద్రానికి మొత్తం 315 టన్నుల ఉక్కునుమాత్రమే సరఫరా చేయడమైనది. ఇందులో 42 టన్నుల ఉక్కును హిందూస్తాన్ నౌకానిర్మాణ కేంద్రము త్రిప్పివంపివేసినది. నౌకానిర్మాణ కేంద్రము ఆర్డరిచ్చిన స్టీలు ఉక్కు సప్లయ్ లేకపోవడమే ఇందుకు కారణము.

1200 టన్నుల ఉక్కు సప్లయ్‌చేస్తామని హామీయిచ్చి, 228 టన్నులు మాత్రమే సరఫరా చేయడమువల్ల నౌకానిర్మాణ కేంద్రములో ఓడలనిర్మాణ కార్యక్రమం దెబ్బతింటున్నది. హిందూస్తాన్ నౌకానిర్మాణ కేంద్రము, రూర్కెలా ఉక్కు కర్మాగారం ఈ రెండు ప్రభుత్వరంగము లోనివే. ఈ రెంటి మధ్య కొంతకాలము వివాదము నడచినట్లు, ఆ తరువాత సామరస్యము కుదిరినట్లు తెలుస్తున్నది.

ఐ. ఎస్. ఏలో పనిచేసిన వారికి సహాయం

భారత ప్రభుత్వంచే మరో 30 లక్షలు రేటాయింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: నేతాజీబోస్ కట్టిన భారత జాతీయసైన్యంలో పనిచేసి, సైన్యంలోంచి వెడుదల చేయబడిన మాజీ సైనికుల సహాయార్థం భారతప్రభుత్వం మరో 30 లక్షల రూపాయల సహాయాన్ని ప్రకటించింది.

ఈ సహాయాన్ని వినియోగించి పద్ధతిపక్షణ శాఖవారు ఇట్లా వివరిస్తున్నారు: ఆఫీసర్లకు రు. 1500; జె. సి, ఓ. లకు రు. 500; ఎన్. సి. ఓ, లకు రు. 220; ఓ. ఆర్. లకు—రు. 160; ఎన్. ఏ. లకు—రు. 120! చొప్పున ఈ పరిహారం చెల్లించబడుతుంది.

అల్జీరియా, మొరాకో సరిహద్దుల్లో భీషణ పోరాటం

మొరాకో చేటాంకులు, విమానాలు వినియోగం

అల్జీరియా ముందుగా విమానాలతో దాడి సాగించినట్లు మొరాకో ఆరోపణ

కొలాంబెషార్, అల్జీరియా, అక్టోబర్ 17:

అల్జీరియా మొరాకో సరిహద్దుల్లో నిన్నటిరోజంతా ఉభయదేశాల సైన్యాలమధ్య భీషణ సంగ్రామం కొనసాగింది. ఆ పోరాటం ఇంకా సాగుతోంది.

యుద్ధంలో మొరాకో సైన్యాలు టాంకులను, విమానాలను ఉపయోగిస్తున్నట్లు అల్జీరియా ప్రభుత్వప్రతినిధి ఒకరుచెబుతున్నారు.

సుంకేష్‌కు ఆగ్నేయంగా 210 మైళ్ల దూరంలో ఈ పోరాటం ఇంకా కొనసాగుతున్నట్లు మొరాకో సమాచారమంత్రి గత రాత్రి ఒక ప్రకటనచేశారు. ఈపోరాటం ఇట్లా కొనసాగుతూవుండటం దురదృష్టమని గూడా ఆయన అన్నారు.

మొరాకో తనట్యాంకులను ఎడారిరాష్ట్రమైన బొర్జాజాట్‌కు తరలిస్తున్నది. అచ్చట మొరాకో సైన్యాలకు, అల్జీరియాదళాలకుభీషణ పోరాటం సాగుతున్నది.

ఫ్రాన్సులోఉద్యోగైన విమిది టాంకులు బొర్జాజాట్ పట్టణంగుండా రణరంగానికి వెళ్లినవి.

నిన్న ఉదయం అల్జీరియనులు ఎదురు దాడి సల్పినారని, తాము ఏ ప్రయత్నానదలి పోలేదని, మొన్నటి స్వాధీనాలలోనే తమ సైన్యాలు నిలచివున్నవని మొరాకో వ్యవసాయశాఖమంత్రి, హస్సేన్ రాజు మంత్రివర్గంలో డైరెక్టర్ జనరల్ శ్రీ అహమ్మద్‌రెడా గ్విడీరా నిన్న తెలియజేశారు.

మొరాకో, అల్జీరియాలు తమ మధ్య యుద్ధస్థితి ఏర్పడివున్నట్లు ప్రకటించలేదు.

అల్జీయా సైన్యానకు విపరీతమైన నష్టం జరిగినట్లు మొరాకో అధికారులు తెలియజేశారు.

అంతకుముందు మొరాకో సమాచారశాఖ రాబట్‌నుంచి ఒక ప్రకటనచేస్తూ అల్జీరియా విమానమొకటి ఒయెద్‌జెర్మ్ ఒయెద్‌స్పర్ ప్రాంతాలపై బాంబులువేసినట్లు తెలియచేసింది. బేడెనాబ్‌లోని మొరాకన్‌సంస్థానానికి సమీపంలో ఆ ప్రాంతాలున్నవి. ఇది వచ్చిరాడు పోరుసాగుతున్న ప్రాంతానికి ఉత్తరంగా వున్నది.

ఇవ్వటకు ఆగ్నేయంగా 2జ0 మైళ్ళ దూరంలోవున్న సరిహద్దు ప్రాంతంలో పెద్ద పెట్టున సైనికచర్యలు సాగుతున్నట్లు ఆయన తెలియజేశారు.

మొరాకో—అల్జీరియా సరిహద్దులో వివాదగ్రస్థమైన హస్సీబీడా, టిన్‌జేబ్ కనుల కేంద్రాలవద్ద దాదాపు 4000 మంది మొరాకన్ సైనికులు వున్నట్లు తెలుస్తున్నది. ఆ కేంద్రాలు తమకు చెందుతవంటే తమకు చెందుతవని మొరాకో అల్జీరియాలు వాదులాడుకొంటున్నవి.

మొన్న వివాదప్రాంతంపై విమానయుద్ధం జరిగినట్లు మొరాకో పత్రికలు ప్రకటించినవి.

అల్జీరియా అధ్యక్షుడు అహమ్మద్ బెన్‌బెల్లా దూతలు మొన్ననిక్కడ సంప్రతింపులు జరిపి అల్జీర్స్‌కు తిరిగివెళ్లారు. వారి పునరాగమనం కోసం అధికారులు ఎదురు చూస్తున్నారు.

గుర్తులులేని విమానమొకటి అల్జీరియా దళాలకు సహాయం చేస్తున్నదని, విదేశీయులు దానిని నడుపుతున్నారని మొరాకో ప్రభుత్వ పత్రిక "అంబర్ సా" ప్రకటించింది.

అల్జీరియాలో రిక్రూట్‌మెంట్

అబలల ఉత్సాహం

అల్జీర్స్, అక్టోబర్ 16: మొరాకో దురాక్రమణ నిరోధానికి ప్రజలు ఆయుధధారణ చెయ్యాలని గత రాత్రి అధ్యక్షుడు బెన్‌బెల్లా ప్రకటించిన వెంటనే యువకులు, గెరిల్లా పోరాటంలో పాలొంగినవారూ అనేకమంది సైన్యంలో చేరేందుకు ముందుకువచ్చారు. ఒక కేంద్రంలో మూడుగంటలలోనే 5000 మందికిపైగా సైన్యంలో చేరేందుకు తమ పేర్లు యిచ్చారు.

స్త్రీలుకూడా ఉత్సాహంగా వచ్చి తమ పేర్లు ఇచ్చారు.

వివాదగ్రస్థ ప్రాంతాలలో 4000 మంది మొరాకన్ సైనికులలో 400 మంది అల్జీరియన్ యోధులు పోరాడుతున్నట్లు బెన్‌బెల్లా నిన్న ప్రకటించారు.

మొరాకోరాజు హస్సన్‌తో సంప్రతించి వచ్చిన తన ప్రత్యేక దూతలతో బెన్‌బెల్లా నేడు సంభాషణలు జరిపారు.

గ్యాస్‌సన్స్ లేబొరేటరీ పరికరాల ప్రదర్శన

మద్రాసు, అక్టోబరు 17: విదేశీ ద్రవ్యాన్ని మిగుల్చుకునే నిమిత్తము, మన కవసరమయ్యే సరుకులను విదేశాలనుండి దిగుమతి చేసుకునే పద్ధతికి స్వస్తిచెప్పాలి. మనకయ్యే సరుకులను సమకూర్చే బాధ్యత ఉత్పత్తిదారులపైన ఉన్నది. అని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం గతసాయంత్రం ఇక్కడ గ్యాస్‌సన్స్ లేబొరేటరీ పరికరాల ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఇంకా యిలా అన్నారు: ఇటీవల కొద్ది సంవత్సరాలుగా దిగుమతులను పరిమితంచేస్తూ అంశలు విధించడము దేశంలో పారిశ్రామికాభివృద్ధిని ఒకవిధంగా ప్రోత్సహించినది. స్వాతంత్ర్యం రాకముందు మనకు కావలసినవి విదేశాల నుండే దిగుమతిచేసుకునే వారము. విదేశీ ద్రవ్యాన్ని మిగుల్చుకునేందుకు యిప్పుడు దిగుమతిచేసుకునే పద్ధతికి స్వస్తిచెప్పాలి. నాణ్యమైన సరుకులను ఉత్పత్తిచేసి, సప్లయ్ చేయవలసిన బాధ్యత ఉత్పత్తిదారులపై వుంది.

ఈ సందర్భంగా జరిగిన సభకు—ఎ. సి. కాలేజి అఫ్ టెక్నాలజి (మద్రాసు) డైరెక్టరు డా॥ జి. ఎస్. అద్వ అధ్యక్షత వహించారు. ప్రదర్శనను ఏర్పాటుచేసిన 'కిల్బర్న్ అండ్ కంపెనీ లిమిటెడ్' మేనేజరు శ్రీ ఆర్. ఎన్. సంతప్ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు, గ్యాస్‌సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టరు శ్రీ ఎన్. ఎన్. బెనర్జీ వందనసమర్పణ చేశారు.

ఈ ప్రదర్శనలో ఖనిజాలను శుద్ధిచేసే యంత్ర పరికరాలన్నీ వున్నాయి. లేబొరేటరీ పరికరాలన్నీ వున్నాయి. అల్బేనియన్ పీఠిలోని సెయింట్‌మేరీస్ హాలులో ఈ ప్రదర్శన నేటి నుండి 3 నాళ్లు నిర్వహించబడుతుంది.

దక్షిణరాష్ట్రాల మధ్య విద్యుత్ సమన్వయం

అక్టోబరు 28 న చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: దక్షిణరాష్ట్రాల మధ్య విద్యుచ్ఛక్తి సమన్వయాన్ని సాధించి సమిష్టి 'గార్డ్'ను ఏర్పాటు చేయడానికిగాను ఈ దక్షిణ రాష్ట్రాలమధ్య ఉన్నతస్థాయి మంతనాలను కేంద్రం ఏర్పాటు చేస్తున్నది.

ఈ మంతనాలు అక్టోబరు 28 న బెంగుళూరులో డా. కె. ఎల్. రావు అధ్యక్షతను ప్రారంభం అవుతాయి అంధ్ర, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాల విద్యుత్‌శాఖా మాత్యులు ఈ చర్చల్లో పాల్గొంటారు.

ఈ ఏర్పాట్లు గనుక జరిగి,సమిష్టి 'గార్డ్' నిర్వడితే విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అయ్యే పెట్టుబడి ఖర్చులో రు. 22 కోట్ల 73 లక్షలు, నిర్వహణ వ్యయంలో రు. 2 కోట్ల 60 లక్షలు కలిసివస్తాయి.

తటస్థ రాజ్యాల అధినాయకసభ

కెయిరో ప్రతిపాదనకు భారత్ అనుకూల్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: కెయిరో మంతనాల అనంతరం శ్రీ నాసర్, శ్రీమతి సిరిమావో బండార నాయకేలు సూచించిన తటస్థ రాజ్యాల సభకు భారత ప్రభుత్వం అనుకూల్యాన్ని ప్రకటిస్తున్నది. అయితే ఆ సభ జరిగే పద్ధతిని గురించిన వివరాలకోసం ఇంకా నిరీక్షిస్తున్నది.

భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఈ విషయాన్ని గూర్చి మాట్లాడుతూ ఇట్లా అన్నారు: ఈ ప్రతిపాదనతాలూకు వివరాలు తెలిసేదాకా నికరమైన నిర్ణయాన్ని ప్రకటించడం సాధ్యంకాదు. అయితే ఈ సూచనకు మాత్రం భారతప్రభుత్వం అనుకూలంగా వుంది."

ఈమధ్య పరిహద్దు వివాదాన్ని గురించి చైనా వ్రాసిన ఉత్తరానికి భారతప్రభుత్వం తన సమాధానాన్ని నేడుఢిల్లీలోని ఆదేశంలోయ వారి కార్యాలయానికి అందజేసింది.

అక్టోబరు 13 న చైనా తన ఉత్తరాన్ని ప్రకటించింది. దానిలో చైనా కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా తిరస్కరించింది. అంతేగాక గత ఏప్రిల్ 3 న భారతదేశం చేసిన నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలను గూడా చైనా తిరస్కరించింది.

చైనా ఈ ఉత్తరంవల్ల, ఆదేశానికీ ఈనడి హద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకునే ఉద్దేశం పెకింగ్‌కులేదని స్పష్టంగా తేలిపోయింది అని నేడు భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు విశదచేశారు.

బైలదిళ్ల ఇనుపఖనిజం ప్రాజెక్టు

పథకవివరణ

దాల్‌పూర్, అక్టోబర్ 16: బైలదిళ్ళలో నిర్మాణం చేయనున్న ఇనుపఖనిజం ప్రాజెక్టు దేశంలోకెల్లా పెద్దదని, ఇక్కడనుండి 1966 నుంచి సాలుకు 40 లక్షల టన్నుల చొప్పున ఇనుపఖనిజం జపాను ఉక్కు మిల్లులకు సరఫరా చేయబడుతుందని ప్రాజెక్టు మేనేజరు శ్రీ పథక్ నిన్న ఇచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు.

బైలదిళ్ళ ప్రాంతంలో ఇనుపగనులు పుష్కలంగా వున్నాయని, ఇక్కడనుండి 19 సంవత్సరాలపాటు జపానుకు ఇనుము సరఫరా చేయబడుతుందనిగూడా ఆయన చెప్పారు.

ఈ ప్రాజెక్టుమీద పెట్టుబడి ఖర్చులు 16 కోట్లు కాగలవన్నారు.



బలము మరియు శక్తి కోసం బోర్న్-విటా

BOURN-VITA

తయారు చేయువారు: Cadbury's

18-10-63 మొదలు భారత్ మద్రాసులో (ఫోన్: 51447)

చాలాకాలముగా ఎదురుచూడబడిన పౌరాణిక చిత్రము

"విష్ణుమాయ"

కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల

రిజర్వు చేసికొనండి.

అప్రయత్నము

ఎంతమాత్రము కష్టపడకుండా అప్రయత్నంగా వ్రాయడానికి పైలట్ పెన్‌ను పోలినది ఇంకోటి లేదు. దీని పాళీ ప్రత్యేకముగా గట్టి చేయబడిన ఉక్కుతో తయారైంది. ఎంతటి పీడన కాగితము మీదైనాసరే అతిమృదువుగా జారిపోతుంది పెన్. రూ. 4.75/-లు మొదలు రూ. 11.50/-లు వరకు మీ అవసరాలకు అనువుగా పైలట్ పెన్ ఉంది. ఇంతేగాక కానుకలుగా ఇవ్వడానికి అందమైన ప్రాపెల్లింగ్ పెన్సిల్‌తో ముడ్డుతాళితో గిఫ్ట్ సెట్.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన జపాన్ పైలట్ పెన్ కంపెనీవారి సాంకేతిక సహకారంతో పైలట్ పెన్‌లు ఇండియాలో తయారు కావడు చున్నవి.

హెచ్చరిక: దాదాపు ఇంకా మోసగాళ్లు మా పాత పెన్నులకంటే ఇమిటేషన్ రకాలను 'పైలట్—మేడ్‌ఇన్ జపాన్' అనే మార్కుతో ఇండియాలో తయారుచేసి అమ్ముతున్నారు. కాబట్టి మీరు గమనించ వలసినది - మా అన్ని రకాల పెన్నులను పైన చూపించినట్లుగా గ్రీన్ పైలట్ క్లిప్స్ ఉంటాయి. ఇంకా నమ్మకమైన పైలట్ పెన్ వెల రూ. 4.75 లు కన్న తక్కువలేదు.

పైలట్

TRADE MARK

ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
అమ్మకస్థావరాలు: కాలనీ టెంపర్, అప్పూచిన్ స్ట్రీట్, మద్రాసు.1
కార్యాలయం: పొలార్ పి.ఒ., బెంగుళూరు రిజిస్ట్రీ, ఇండియా

IWT-PP-2190 Rev

అమ్మకము మరియు సర్వీసు: మెసర్సు జెమ్ & కంపెనీ, ఎన్. ఎస్. సి. బోస్ రోడ్, మద్రాసు-1.



ఫ్యాక్టరీ దీపాలకు ఫిలిప్స్ ఫిట్టింగులను అమర్చండి

అవి ఆపత్తులను తగ్గిస్తాయి—! బాగా వెలుగుతాయి—చాలాకాలం మన్నుతాయి

ఫిలిప్స్ ఫిట్టింగులు విశిష్టరకపు సరంజామలతో ముందుగానే వైరుకావింపబడి వస్తాయి



ఫిలిప్స్ పాలీస్టరు బలాస్టులు—అస్టిమమ్ వాపేతికి, లాంపు చాలాకాలం మన్నడానికి.

ఫిలిప్స్ స్టార్టర్లు మరియు స్టార్టర్ హోల్డర్లు—లాంప్, బలాస్ట్ చాలాకాలం మన్ని పాజిటివ్ ఇగ్నిషన్ కలిగించడానికి.

ఫిలిప్స్ లాంపు హోల్డర్లు—లాంపులు భద్రంగా హోల్డరులో ఉండి లాంపు పిన్నులకు సరియైన తాకుడు కలిగించడానికి.

శాస్త్రయుక్తంగా దక్షైను కావింపబడి బలిష్ఠంగా నిర్మింపబడ్డ ఫిలిప్స్ ఫ్లూరెసెంట్ లైట్ ఫిట్టింగులు మీ ఫ్యాక్టరీకి ప్రసరింప చేయుకలిగినంత వెలుతురును ఇచ్చి పనివాండ్రు చేసే ఉత్పత్తినిపెంచి వారి నితినిధర్మాన్ని పెంపొందిస్తాయి. అంతర్జాతీయ ప్రమాణ నిర్దేశాలకంటె ఎక్కువ ప్రమాణాలకు అనుగుణ్యంగా అనేక రకాలతో తయారైన విశిష్టమైన ఫిలిప్స్ ఫిట్టింగులు

- నిరాఘాటంగా ఉత్పత్తులను సాగించి, ఆపత్తులను తగ్గించడానికి
- అత్యధికంగా ప్రకాశ ప్రతిఫలాన్ని పొందడానికి
- ఉపయోగపు ఖర్చులు తగ్గించడానికి
- మార్చులకయ్యే ఖర్చులు తగ్గించడానికి, సహకరిస్తాయి

చివరికి మిత వ్యయానికి ఫిలిప్స్ ఫిట్టింగులను, ల్యాంపులను, తదితర సరంజామలను కొని వాడండి.



ఫిలిప్స్

లాంపులు మరియు లైటింగుకు మార్గదర్శకులు.

PHILIPS

(ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్)

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ (అధిక)కార్తిక శుద్ధ పాడ్యమి
1963 సం॥ అక్టోబరు 18 శుక్రవారం
శు॥ పాడ్యమి రా. 8-27; చిత్తా ఉ. 7-24; వర్జ్యం వ. 1-40 ల 3-27 కు.
శు॥ విదియ అక్టోబరు 19 శనివారం
శు॥ విదియ రా. 10-55; స్వాతి వ. 10-15 వర్జ్యం సా. 4-33 ల 6-21 కు.

ఆంధ్రపత్రిక

ఉడులేయవి యొసరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
వారులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ కార్తిక
శుద్ధ పాడ్యమి
శుక్రవారం

అల్జీరియా - మొరాకో

సరిహద్దులు కారణంగా అరబ్ రాజ్యాలైన మొరాకో-అల్జీరియాలమధ్య యుద్ధం జరుగుతున్నది. ఉభయదేశాలు ఈసమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరుకుంటూ అనుకోను మంతనాలు సాగిస్తూకూడా యుద్ధానికి తలపడుతున్నాయి అంటే, ఈసమస్య పైకి కన్పడుతున్నంత తేలికసమస్యకాదని, అది జటిలమైంది, అంతర్జాతీయంగా ఉద్రేకాలను రెచ్చగొట్టేదిఅని విదితం అవుతున్నది.

ఆఫ్రికా ఖండంలోని వారు గనుక ఈ ప్రాంతాలకు స్వాతంత్ర్యం ఇచ్చేవుడు జాగ్రత్తగా వ్యవహరించి వున్నట్లయితే ఇప్పుడు ఈ తగాదా వచ్చేదికాదు. 1946 దాకా ఇప్పుడు తగాదాలోవున్న దక్షిణ సహారా ప్రాంతాలు మొరాకోక్రింద వున్నాయి. ఆతర్వాత వాటిని ఫ్రెంచివారే అల్జీరియాలో చేర్చారు. అదీగాక 1960 లో ప్రత్యేక అబ్బాస్‌కు, మొరాకో రాజుకు ఈప్రాంతాలను గూర్చి రహస్య ఒప్పందం ఒకటి జరిగిందని, దానినిబట్టి అల్జీరియాకు స్వాతంత్ర్యం రాగానే ఆప్రాంతాన్ని మొరాకోకు ఇచ్చివేయగలమని ఆయన అంగీకరించారని ఒకవాదం వుంది. అయితే ఇది అంతా పాతచరిత్ర. ఇప్పుడు ఈతగాదా శాంతియుతంగా గాక, సైనికబలప్రయోగం ద్వారా పరిష్కరించుకోవాలని, అట్లా సాధ్యంకాని పక్షంలో దీనిని అంతర్జాతీయ సమస్య క్రింద మార్చుచేస్తే తగాదా అట్లా కొనసాగిపోతూ వుండి అగరాజ్యాలకూడా ఇందులో ప్రమేయం పెట్టుకోవలసి వస్తుందనీ మొరాకో భావించి, అల్జీరియా అధీనంలోవున్న ఈ వివాదగ్రస్త ప్రాంతాలపై ముందు దాడిచేసింది. అల్జీరియాలో బెల్లావర్గానికి, ఇతర తిరుగుబాటు వర్గాలకు మధ్య ప్రారంభమైన పోరాటాన్ని ఈ సందర్భంలో మొరాకో తనకు అనరా చేసుకోవచ్చునని కూడా మొరాకో ఆలోచించి వుంటుంది. అందువల్ల కశైలీ తిరుగుబాటు ప్రారంభమైన సందర్భంలో ఈ వివాదాన్ని రెచ్చగొట్టింది.

ఇట్లా ఇప్పుడు ఈ రెండు రాజ్యాల మధ్య తగాదా యుద్ధంగా మారింది. ఇది అరబ్ ఐకమత్యానికి గాని, అరబ్ రాజ్యాల అభివృద్ధికిగాని దోహదం చెయ్యదు. అందువల్ల అరబ్ రిపబ్లిక్, టునీషియా వంటి రాజ్యాలు ఈయుద్ధాన్ని వెంటనే విరమించవలసినదిగా ఇటు మొరాకోను, అటు అల్జీరియాను కూడా అర్థిస్తున్నాయి. అల్జీరియా ఈతగాదాను ఆడిస్ అబాబా ఆఫ్రికా ఐకమత్యసంస్థద్వారాగాని, లేక అరబ్ లీగుద్వారాగాని తేల్చుకోవచ్చునని కూడా కొందరు ఉభయరాజ్య హితాభిలాషులు సూచిస్తున్నారు. అట్లా కాని పక్షంలోనయినా పరిస్థితి ద్వారా అయినా పరిష్కరించుకోవాలంటున్నారు. ఇప్పుడు ఈ రెండు రాజ్యాలలో ప్రతి ఒక్కటి శాంతినే కోరుతున్నట్లు చెబుతున్నది గనుక, ప్రస్తుతం సాగుతున్న సంఘర్షణను ఆపి, యుద్ధవిరమణను ఏర్పాటు చేసుకొని, సౌమ్యంగా సమస్యను పరిష్కరించుకొనడం మంచి పద్ధతి.

పంజాబులో కమ్యూనిస్టుల విడుదల

చండీగఢ్, అక్టోబరు 16: పంజాబు ప్రభుత్వం 24 మంది కమ్యూనిస్టు నిర్బంధితులను విడుదలచేయవలసిందిగా ఉత్తర్వు చేసింది. ఇప్పుడు ఈ రాష్ట్రంలో ఇంకా 10 మంది కమ్యూనిస్టులు మాత్రమే నిర్బంధంలోవున్న వారు వున్నారు.

నెలాఖరున వైమానిక శిక్షణ విన్యాసాలు

మళ్ళీ దండయాత్రకు దిగకుండా చైనాకు బెదురుగా భారత్‌కు పాశ్చాత్యుల తోడ్పాటు

లండన్, అక్టోబర్ 16: భారత వైమానిక రక్షణ వ్యవస్థకు సహాయపడే నిమిత్తం, బ్రిటిష్ విమాన బలానికి చెందిన 12 యుద్ధ విమానాలు యీ నెలాఖరున భారతదేశం వస్తున్నట్లు విమానశాఖ ప్రకటించింది.

డెల్టా రెక్కలు అమర్చబడిన యీ జావెలిన్‌జెట్ యుద్ధవిమానాలు రాత్రి సమయాల్లోను; యింకా అన్నిరకాల వాతావరణంలోను ప్రయాణం చేయగలవు.

అవి, సైప్రస్, బహ్రీన్‌లవద్ద రాత్రిక్లుఆగి అక్టోబర్ 26, 27 దీలలో భారతదేశానికి చేరుకుంటాయి.

భారత విమానబలంలో సమిష్టి శిక్షణ విన్యాసాల్లో పాల్గొనటానికి యుద్ధవిమానాలను పంపాలని గత వేసవిలో ప్రకటి. పబడిన అంగీకారం—అమెరికన్ వత్తిడికింద యీ విమానాలు భారతదేశానికి పంపబడుతున్నట్లు వైమానికశాఖ ప్రకటించింది.

250 మంది దాపతులు, తదితర మద్దతు దారులతో కూడిన యీ బ్రిటిష్‌దళం, కలకత్తాకు 75 మైళ్ల దూరంలోవున్న కలైకుండవద్ద విడిదిచేస్తుంది.

సంచార రాడార్ యంత్రపరికరాలను ఉపయోగించటంలో భారత నిపుణులకు ప్రత్యేక శిక్షణ యివ్వటానికి వీలుగా యీ విమానాలు విన్యాసాలు నిర్వహిస్తాయి.

అదే సమయంలో అమెరికా విమానబలానికి చెందిన యుద్ధవిమాన పటాలం ఒకటి ఢిల్లీ ప్రాంతంలో యిదే విధమైన విన్యాసాలు సాగిస్తుంది. ఆస్ట్రేలియన్ విమానబలానికిచెందిన రెండు కాన్‌బెర్రా విమానాలుగూడా యిందులో పాల్గొంటాయి.

ఈ సందర్భంలో బ్రిటిష్ వైమానికశాఖ చేసిన ప్రకటనను ఉదహరిస్తూ న్యూఢిల్లీలో బ్రిటిష్ సమాచారశాఖ ఒక పత్రికా ప్రకటనను జారీ చేసింది. బ్రిటిష్‌బలానికి (గ్రూప్ కెప్టెన్ గేజ్ హెడ్, జావెలిన్ పటాలానికి వింగ్‌కమాండర్ జేమ్స్‌బెల్ నాయకత్వం వహిస్తారని యీ ప్రకటన పేర్కొన్నది.

బ్రిటిష్ రాయల్ విమాన బలపటాలం లాలూకు తొలిఒట్టు రేపు ఉదయానికి కలకత్తా చేరుకుంటుంది.

జావెలిన్ పటాలం, రెండు దశాబ్దాల క్రితం భారత్‌కు వస్తుంది. మొదటిది అక్టోబర్ 26 న, రెండవది ఆ మరునటి రోజున చేరుకుంటాయి.

జావెలిన్‌లో ఎగరటానికి కావలసిన సామాగ్రి లేని స్థావరంనుంచి ఆపనిచేయవలసి ఉన్నందువల్ల అనేక విడిభాగాలు, తదితర సామాగ్రి బ్రిటన్‌నుంచి విమానాల్లో రవాణా చేయబడుతున్నది. వీటిలో రెండు బ్రిన్టల్ సీ ఢిల్లీ సప్లైర్ ఇంజన్లుగూడా ఉన్నాయి. ఈ సామాగ్రిని, భూమిమీద మద్దతుగా నిలిపే సిబ్బందిని బ్రిటానియా విమానాల్లో పంపుతారు.

'జావెలిన్లు నవంబర్ 18, 19, 20 తేదీలలో మూడు జట్లుగా భారతదేశంనుంచి వెళ్లిపోతాయి.

విమానయానంలో కొత్త రికార్డు

వాషింగ్టన్, అక్టోబరు 17: బి-58 హైస్కర్ రకం బాంబరు విమానం టోకియోనుంచి లండన్‌కు దారిలో ఎక్కడా ఆగకుండా 8 గంటల 35 నిమిషాలలోచేరి విమానయానంలో కొత్తరికార్డును స్థాపించింది.

ఈ రికార్డును స్థాపించిన అమెరికా విమానబలాన్ని, ఆ బలంతాలూకు వైమానికులను అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నేడు అభినందించారు. ఈ రికార్డు ప్రయాణవేగాన్ని గురించిన ప్రకటనగూడా అయనచేశారు.

1955 లో బ్రిటిష్ కాంబెర్రా జెట్‌విమానం ఈమార్గంలో ఇట్లాగే ప్రయాణంచేసి లండన్‌కు 17 గంటల 42 నిమిషాలలో చేరుకుంది. ఇప్పుడు ఈ అమెరికా విమానం అందులో సగం కాలంలో అదేయాత్రచేసి మునపటియం సాధించింది.

ఈ విమానం సగటున గంటకు 938 మైళ్ల చొప్పున ప్రయాణం చేసింది.

టోకియో, లండన్‌ల మధ్యదూరం విమానమార్గంలో 8028 మైళ్లు.

ప్రాజెక్టుల నిర్మాణసంస్థ

జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ సంస్థను ఏర్పాటుచేసి ఆరేళ్లు అయింది. ఈసంస్థ, పెద్ద పెద్ద జాతీయ ప్రాజెక్టులను నిర్మించటంలో ప్రైవేట్ కాంట్రాక్టర్లతో పోటీ చేయగలదనీ, ప్రాజెక్టు నిర్మాణంలో అగినంత ఖర్చు తగ్గించగలదనీ, వీలైనంత తక్కువ కాలంలో ఫలితాలను సాధించగలదనీ, అయితే పనిలో నాణ్యానికి లోటు రానీయదనీ, ఈ స్వల్పకాలంలోనే రుజువు చేసుకుంది. ఈవిధంగా ఈ సంస్థ, పెద్ద పెద్ద జాతీయ సమస్యల సమర్థవంతంగా పరిష్కరించటానికిసహాయపడింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక కింద ప్రాజెక్టుల నిర్మాణం, ముఖ్యంగా భారీ ప్రాజెక్టులు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు, నిర్మాణం, జోరుగా కొనసాగుతున్నప్పుడు, వాటికింద విపరీతంగా డబ్బు ఖర్చు కావటం సంభవించింది. ఆ ఖర్చును తగ్గించకపోతే ప్రణాళికాలక్ష్యాలకే అంతరాయం కలుగుతుందని స్పష్టమైంది. ఆ రోజులలో ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటు కంట్రాక్టర్లమీదనే ఆధారపడవలసి ఉండేది.

ప్రణాళిక ప్రాజెక్టులకు యింత ఎక్కువగా డబ్బు ఖర్చు అవుతున్నందుకు పార్లమెంటరీ సంఘాలు, ఆడిటర్ జనరల్ అందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటులోనూ, యితరత్రాను ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని విమర్శించారు.

ప్రభుత్వ విభాగాలే ప్రాజెక్టును నిర్మాణాన్ని కొనసాగించినట్లయితే కలిగే లాభాలను సమకూర్చుగలగే సంస్థనూ, ప్రైవేటు నిర్మాణ సంస్థలవలె చురుగ్గాను పరిస్థితులకు అనుగుణంగాను పనిచేయగల సంస్థనూ ఈ రెండు సౌకర్యాలనూ కలుగజేసే సంస్థ ఉండటం అవసరమని ప్రభుత్వం గుర్తించింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక మూడో సంవత్సరంలో, అంటే 1955 లో శ్రీనగర్‌లో జరిగిన గోష్ఠిలో కేంద్ర విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ మంత్రిత్వశాఖ ఈ విషయాన్ని చర్చించింది. ఈ జాతీయ ప్రాజెక్టుల నిర్మాణసంస్థను ఏర్పాటుచేయాలనే భావం అక్కడే కలిగింది. రాష్ట్ర ప్రభుత్వాలు గూడా పార్లమెంట్లుగా ప్రభుత్వ సంస్థనొకదాన్ని ఏర్పాటుచేస్తే, చాలా వరకు చిక్కులు తీరిపోతాయని గూడా తలంచారు. అందుమూలంగా సాంకేతిక సిబ్బందినీ, వస్తు సామగ్రులనూ, యంత్రపరికరాలు మొదలైనవాటిని పూర్తిగా వినియోగించుకోవీలౌతుందని భావించారు. ఆవిధంగా ఈ జాతీయ ప్రాజెక్టుల నిర్మాణసంస్థ 1957 జనవరి 9 న యేర్పడింది.

ఈ సంస్థకు చెల్లించిన పెట్టుబడి డబ్బు రూ. 133 లక్షలు ఉంది. భారత ప్రభుత్వమూ, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, కేరళ, జమ్మూ—కాశ్మీర్, పంజాబ్, అస్సాం ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల ప్రభుత్వాలూ ఈ డబ్బును యిచ్చాయి.

డైరెక్టర్ల బోర్డు ఒకటి ఈ సంస్థను నిర్వహిస్తున్నది. రాష్ట్రపతి ఈ డైరెక్టర్లను నియమిస్తారు. ఈ సంస్థలో పార్లమెంటు రాష్ట్రాలకూ, కార్మికులకూ, వ్యాపారస్తులకూ ఈ బోర్డులో ప్రాతినిధ్యం ఉంటుంది.

ఈ సంస్థ ప్రధానకార్యాలయం ఢిల్లీలో ఉంది. దీనిలో రోజువారి పరిపాలనా విషయాలను మేనేజింగ్ డైరెక్టర్ నిర్వహిస్తారు. ఈ సంస్థ ప్రధాన కార్యాలయంలోని కొంతమంది సాంకేతిక అధికారులు, ఇతర అధికారులు ఒక చీఫ్ ఇంజనీర్, ఒక ఆర్థిక సలహాదారుడు ఇతర సిబ్బంది ఈయనకు సహాయం చేస్తుంటారు.

నిర్మాణ కార్యకలాపాలను నిర్వహించటానికిగాను, ఒక ఎగి క్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యం క్రిందనో, లేదా ఒక సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆధ్వర్యం క్రిందనో, ఇది ఆ పనినిబట్టి ఉంటుంది. ప్రత్యేకంగా క్షేత్ర బృందాలను (ఫీల్డ్ యూనిట్లు) ఏర్పాటు చేస్తారు.

సంక్లిష్టమైన వాటితో సహా అన్ని రకాలైన పెద్ద పెద్ద నిర్మాణపు పనులన్నిటినీ నిర్వహించగల స్థితిలో ప్రస్తుతం యీ జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ సంస్థ ఉన్నది.

సాంకేతిక సిబ్బంది

ఉన్నత అర్హతలు గలిగినట్టి అనుభవం గలిగినట్టే ఇంజనీర్లు, ప్లానింగ్ విషయంలోను పనులను నిర్వహించటం విషయంలోను ప్రత్యేక ప్రావీణ్యాన్ని గడించిన వివిధవర్గాలకు చెందిన టెక్నీషియన్లు ఈ సంస్థకు ఉన్నారు.. చీఫ్ ఇంజనీర్ హోదాలో ప్లానింగ్ అధికారు ఒకరున్నారు. మంచి అనుభవంగల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కొంతమంది ఈయనకు సహాయం చేస్తుంటారు. వీరు కావలసిన యంత్రాలను గురించి ప్రాజెక్టు ప్రాంతంలోని సిబ్బంది నిర్వహించవలసిన పనులను గురించీ సూచిస్తారు. ప్రోగ్రెస్ రిపోర్టులను తయారు చేస్తారు. ఎక్కడైన అడ్డంకులు ఏర్పడితే గమనించి, పని నిర్వహణలో ఎదురయ్యే వివిధ సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తారు.

వివిధ రకాలైన నదీలోయ ప్రాజెక్టులను నిర్మించగలిగినవారూ సంక్లిష్టమైన యంత్రాంగాన్ని నిర్వహించగలవారూ ఇటువంటి టెక్నీషియన్లు రంగంలో పని చేస్తుంటారు.

అన్ని స్థాయిలలోను సహకార ముండటం మంచిది. ఉన్నతస్థాయిలో చేసే నిర్ణయాలను వెంటనే, స్వల్పకాలంలో అందజేయటానికి అన్నివిధాలైన ఆధునిక సమాచార రవాణా మార్గాలను వినియోగిస్తారు. ఉన్నత స్థాయి సమావేశాలను ఏర్పాటుచేసి ముఖ్యమైన నిర్ణయాలన్నిటినీ వెన్వెంటనే చేస్తుంటారు. అవసరమైతే ప్రత్యేక సమావేశాలను కూడా ఏర్పాటు చేస్తారు. ఈ జాతీయ ప్రాజెక్టుల నిర్మాణసంస్థ డైరెక్టర్లలో చాలామంది భారతప్రభుత్వంలోను, రాష్ట్రప్రభుత్వాలలోను ఉన్నత పదవులలో ఉన్నవారేను. వీరికి మంచి అనుభవం ఉంది.

మట్టిని మోసుకువెళ్లే యంత్రాలు అన్ని రకాలైనవి యీ సంస్థకు యిప్పుడు ఉన్నాయి. మట్టిని మోసే పెద్ద పెద్ద పనులను గూడా నిర్వహించగల స్థోమతు ఈ సంస్థకు ఉంది. పెద్ద పెద్ద సివిల్ ఇంజనీరింగ్ పనులను నిర్వహించే శక్తి కూడా దీనికి ఉంది.

ఈ సంస్థకు మొదటినుంచీ లాభాలు వస్తూనే ఉన్నాయి. ఇది ఏర్పాటైనప్పటి నుంచీ ఈ సంస్థ భారీ పనులను, స్వల్ప పనులను, అనేక రకాలైన వాటిని నిర్వహించింది. 1961—62 ఆర్థిక సంవత్సరంలో రూ. 310 లక్షల 41 వేల విలువ చేసే పనులను యిది నిర్వహించింది. నాలుగు శాతం డివిడెండ్‌ను ప్రకటించింది.

క్రిందటి ఆరేళ్లలోనూ ఈ సంస్థ చాలా పనులను నిర్వహించింది. ఢిల్లీలో వజీరాబాద్ బారేజీని, బీహార్‌లో కోసీ బారేజీని, కొన్ని విమానాశ్రయాలనూ ఈ సంస్థే నిర్మించింది.

సుమారు రూ. 60 లక్షలు ఖర్చు అయినట్టి ఈ వజీరాబాద్ బారేజీ నిర్మాణం రికార్డు కాలంలో, అంటే ఏడు నెలల్లో పూర్తయింది. ఢిల్లీలో దినదినమూ పెరుగుతున్న జనాభాకు మంచినీటి సౌకర్యాలు ఈ బారేజీ వలన స్వల్పకాలంలో సమకూరాయి.

రూ. 6 కోట్లు ఖర్చుపెట్టి కట్టిన కోసీ బారేజీ నిర్మాణం నిర్ణయించుకున్న కాలానికి అంటే 1962 కి, అనుకున్న అంచనాల ప్రకారం పూర్తయింది. దీని నిర్మాణానికి ప్రత్యేక ప్రాముఖ్య ముంది. ఎందుకంటే దీనిని కట్టుతుండగా సామాన్యంగా ఎదురు కాని కష్టాలు అనేకం సమీపించవలసి వచ్చింది.

ఈ అత్యవసర పరిస్థితి కాలంలో రక్షణ విషయాలకు సంబంధించిన కట్టడాలను కొన్నిటిని నిర్మించే బాధ్యతను ఈ సంస్థ ఈ అత్యవసర పరిస్థితిలో బాధ్యతలను పంచుకోవానికై స్వీకరించింది. ఈ నిర్మాణాల ఉండవచ్చు. ఈ జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ కింద సుమారు రు. 243 లక్షల ఖర్చుచేసి ఈ సంస్థ వీటిని నిర్మించడంలో ప్రముఖపాత్ర అయింది. అధిక ప్రాముఖ్యమిచ్చి వీటిని వహిస్తూనే ఉండగలదు.

నిర్మించారు. ప్రైవేటు కంట్రాక్టర్లు వీటిలో చాలావాటిని నిర్మించటానికి ఒప్పుకోలేదు. ఈ జాతీయ ప్రాజెక్టుల నిర్మాణసంస్థ వీటిని నిర్మిస్తానని తనంతట తానే స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది.

ఇరుగు పొరుగు దేశాలలో నిర్మాణాలు కొనసాగించటానికి కూడా ఈ సంస్థ సహాయపడుతున్నది. నేపాల్‌లో త్రిభువన్ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టువద్ద ఈ సంస్థ సుమారు రూ. 220 లక్షలు ఖర్చుచేసే కట్టడాలను నిర్మించింది. దీనికి తోడు ఈ సంస్థ రాదీనదిమీద ఉక్కు వంతెన ఒకదాన్ని చాలా స్వల్పకాలంలో నిర్మించింది. ఈ రాదీనది ఖాట్మండుకు వాయవ్యంగా సుమారు 40 మైళ్ల దూరంలో ప్రవహిస్తున్నది.

ఈ సంస్థ మరోపద్ధతిగా గూడా గొప్పగా కనబడింది. ప్రైవేటు కంట్రాక్టర్లు పెద్ద పెద్ద ధరలను సూచించకుండా వారిని అదుపు చేయటానికి ఈ సంస్థ ఉపయోగపడింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో నిర్మాణాల విషయంలో ఇది ప్రైవేట్ కంట్రాక్టర్లకు పోటీగా వారు సూచించినదానికన్నా తక్కువ ఖర్చుకు కట్టడాలను నిర్మించేట్లుగా చెయడన్లను పంపింది. దానివలన ఆ రాష్ట్రాలకు సుమారు రు. 400 లక్షలదాకా ఆదా అయింది. ఈ సంస వలన యితర ప్రాజెక్టుల విషయంలో గూడా పరోక్షంగా కొంత ఆదా జరిగింది. ఇతర కంట్రాక్టర్లు తమ రేట్లను తగ్గించారు. పార్లమెంటు తాలూకు అంచనాల సంఘం ఈ సంస్థను ముఖ్యంగా ఇది నిర్ణయించిన వాటిలో నాణ్యం విషయంలో ఎలాంటి లోటూ రానందుకు గొప్పగా ప్రశంసించింది.

ఈ జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ సంస్థ నిర్వహించవలసిన బాధ్యతలు దినదినమూ పెరుగుతుండటంలో వీటిని కొనసాగించగలగటానికి యిది అనేక చర్యలను తలపెట్టింది. ఢిల్లీ, కలకత్తా, బిలాస్‌పూర్‌లో మూడు ప్రాంతీయ కార్యాలయాలను తెరిచింది. ఈ మూడు కార్యాలయాలు ఒక్కొక్కటి ఒక్కొక్క అడిషనల్ చీఫ్ ఇంజనీరింగ్ అధ్వర్యంక్రింద ఉన్నాయి. చాలా డబ్బును ఖర్చుచేసి ఈ సంస్థ అదనంగా యంత్రాలను, పరికరాలను కొన్నది. ఇందుకోసం ఇంకా డబ్బును ఖర్చు చేయటానికి సిద్ధంగా ఉంది. ఈ యంత్రాలను పూర్తిగా వినియోగించటమే కాక వీటిని సక్రమంగా నిర్వహించటం, వీటికి అగిన రిపేర్లను చేస్తుండటం అవసరమని భావించారు. అందుచేత ఆగ్రాలో కేంద్ర కర్మాగారం, స్టోర్సు ఒకదాన్ని ఏర్పాటుచేశారు. కొద్ది ఖర్చుతో ఉత్పత్తిచేయ నీలయ్యే విడిభాగాలను ఈ కర్మాగారంలో తయారు చేస్తున్నారు.

తృతీయ ప్రణాళిక క్రింద ప్రాజెక్టులు మొదలైనవి చాలా నిర్మించబడుతాయి. అదే విధంగా వరుసగా అమలుజరిగే పంచవర్ష ప్రణాళికల క్రింద కూడా యింతకన్నా ఎక్కువగా నిర్మాణ కృషిని కొనసాగించవలసి ఉండవచ్చు. ఈ జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ కింద సుమారు రు. 243 లక్షల ఖర్చుచేసి ఈ సంస్థ వీటిని నిర్మించడంలో ప్రముఖపాత్ర అయింది. అధిక ప్రాముఖ్యమిచ్చి వీటిని వహిస్తూనే ఉండగలదు.

పెరాగ్వేదుస్థితి

పెరాగ్వే సరిగా దక్షిణఅమెరికాకు నడిమిభాగం అని చెప్పవచ్చు. వైశాల్యం సుమారు 157,000 చతురపు మైళ్లు. జెర్మియం, హాలండులు కలిస్తే కూడ ఇంత వైశాల్యం ఉండవు. కాని, జనాభా మాత్రం తక్కువ. నేటి జనసంఖ్య 20 లక్షల లోపు. పరాగువే నది ఈ దేశంగుండా ప్రవహించడం మూలాన ఈ దేశానికి కూడ పరాగువే అను పేరు కలిగినది. ఈ దేశానికి రాజధాని పట్టణం అసంసియన్ అను పురి.

చిత్రమేమిటంటే ఇచ్చట ప్రజలు తమ దేశాన్ని విడిచి పారిపోతున్నారు. ఇది దేశానికి శుభ సూచకం కాకపోయినా, ప్రభుత్వానికి బలదాయకం అవుతున్నది. చాలమంది జనరల్ స్ట్రెస్‌నర్ నియంతృత్వానికి భయపడి పలాయనం చేస్తున్నారు. పక్కలోని రయుతుకి తన భూమిమీద కొద్దిపాటి ఆదాయం కూడ చేతికి వచ్చే నిశ్చయం లేదు. మేధావికి మానసికంగా ఏమాత్రము స్వేచ్ఛలేదు. యువకులకు తగిన ఉద్యోగాలు లేవు. మరి వాళ్లు దేశం విడిచి వెళ్లక ఏమి చేస్తారు? సుమారు 6 లక్షల మంది ఇప్పటికే వెళ్ళిపోయారు. జనాభాలో మూడవ వంతు స్వదేశాన్ని విడిచిపెట్టారు. అసంసియన్‌లో వైద్యనిధి నేర్పుకొన్న డాక్టర్లు అర్జెంటీనా ఉత్తర భాగానికి వెళ్ళి అక్కడ వైద్య వృత్తి చేస్తున్నారు. అలాగే న్యాయవాదులు చాలమంది బోస్ ఐర్స్ మాంటెవిడో పట్టణాలకు వలస వెళ్ళారు. చివరకు పరాగులే కర్మికులు కూడ. పటగోనియాలోను బ్రెజిల్‌లోను చెరకు తోటలలోను నూనెగనులలోను పనులు చూచుకొంటున్నారు.

సహజ సంపద

పరాగ్వే బీదదేశంకాదు. ఎందుచేత నంటే అక్కడ బోలెడుమేర అరణ్యాలున్నవి; వీటినుండి అమ్మకానికి వీలయిన మంచి కలప, పలురకములయిన వ్యావసాయిక పదార్థాలు లభిస్తవి. చెరకు, ధాన్యం, ప్రత్తి, పలు రకముల పండ్లు ఇక్కడ దొరుకుతవి. పశువులపెంపు కూడ అధికం. మెట్ట ప్రాంతాలైన చాకో బిల్లా మొదలగునవి కూడ పనికివస్తవి. జపానీయులు కొందరు ఈ ప్రాంతాలలో వానం ఏర్పరచుకొని ఆ భూములనుండి లాభం పొందగలుగుతున్నారు. అయితే దక్షిణ అమెరికా ఖండం మధ్యభాగంలో ఉన్న ఈ పరాగ్వే దేశంలో రవాణా సదుపాయాలు వాటినంతలేవు. అక్కడినుండి సముద్ర తీర ప్రాంతానికి రావాలంటే నదీ జలాల ద్వారా తప్ప మరొక త్రోవలేదు. రోడ్లుకాని, రైళ్లుకాని కావలసినన్ని లేవు. పారిశ్రామికంగా కూడ పరాగ్వే వెనకబడి ఉన్నది. కొద్దిగా బట్టల మిల్లులు, కొద్దిగా ఆహార గృహ పరికరాల ఉత్పత్తి, కొద్దిగా ఆహార ఉత్పత్తి తప్ప వేరు పరిశ్రమలు లేవు.

పరాగ్వే దక్షిణ అమెరికా మధ్య భాగంలో ఒకదేశం. అక్కడ ప్రస్తుతం జనరల్ స్ట్రెస్‌నర్ అనే సేనాని నియంతృత్వం సాగిస్తున్నాడు. తత్కారణంగా అదేశంలో అభివృద్ధి లేక పోవడమేకాక, ప్రజలు చాలమంది వలసపోతున్నారు. ఆ దేశం సహజ సంపదలు ఉన్నప్పటికీ, రాజకీయ పరిస్థితులవల్ల ప్రజలు బాధ పడుతున్నారు. —సం]

అక్కడ పౌరిసా మనిషికి 100 డాలర్ల ఆదాయం కూడా లేదు. అమెరికన్ రాష్ట్రాలన్నిటిలోను పరాగ్వే అధమ స్థానంలో ఉన్నది.

ప్రభుత్వ అశ్రద్ధ

దేశం ఇంతగా వెనకబడి ఉన్నప్పటికీ, చేయవలసిన పనులు బోలెడు ఉన్నప్పటికీ, జనరల్ స్ట్రెస్‌నర్ ప్రభుత్వానికి ఏమీ చేయ కుట్టినట్టుగా కూడా లేదు. ప్రభుత్వ పద్ధతులలోను, రాజకీయ నాయకుల నడవడికలోను, :పజలకు కావలసిన విషయాలనుపట్టించుకొంటున్నట్లుఎక్కడ కనుపడటం లేదు. కర్మకులు, పనివాళ్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ కూడ అర్థికంగా చాలా దుస్థితిలో ఉన్నారు. వీళ్ల నందరను బాధల పాలుచేసి, ప్రభుత్వం నిర్రవీగుతున్నది.

అంతర్జాతీయ దృష్టిలో మాత్రం పరాగ్వే ప్రభుత్వం ప్రగతికి పాటుపడుతున్నట్లు, స్వేచ్ఛాయుత ఎన్నికలవలన ఏర్పడ్డ పార్లమెంటుమూలంగా ప్రభుత్వం సాగుతున్నట్లు, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా మంత్రివర్గాలు ఏర్పాటు అగుతున్నట్లు, నాటకం ఆడుతున్నారు.

సైనిక విజృంభణ

ప్రస్తుతం కొంరాడో అను పార్టీ ప్రభుత్వం సాగిస్తున్నప్పటికీ, నిజంగా అధికారం చెలాయిస్తున్నది సైనిక వర్గం. ప్రస్తుతం పరాగ్వేకి సైదేశాలనుంచి భయపడవలసినది ఏమాత్రము లేకున్నప్పటికీ, దేశంలో సైన్యం మాత్రం అవసరానికి మించిన బలంతో రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలను కూడ వశం చేసికొని ఉన్నది. మిగతా అన్ని వృత్తులకన్న సైనిక వృత్తిలోనే అధికమైన జీతాలు. సైనికుల జీతాలు విద్య విద్యాలయం అధ్యాపకుల జీతాలకన్న ఎక్కువ. సైగా భోజనం, వసతి, ప్రయాణ సౌకర్యాలు ఉచితం. అంతేకాక, సైనికోద్యోగులు క్రొత్తగా చేరిన సైనికులచేత ఇంటి పనులు కూడ చేయించుకొంటారు.

సాధారణ పౌరుని స్థితి మాత్రం హీనాతిహీనంగా ఉన్నది. సైనికోద్యోగుల సహాయం లేనిదే ఏ విధమైన పనియు దొరకడం కష్టం. ప్రభుత్వానికి దాసోహం అంటేనే జీవనోపాధి లభిస్తుంది. ప్రజల జీవనోపాధి ప్రభుత్వం చేతులో పెట్టుకొనడంవలన ప్రభుత్వం స్ట్రెస్‌నర్ ప్రభుత్వం ఆడినది ఆట పాడినది పాటగా ఉన్నది. (పోరం సర్వీస్.)

శ్రీ లూయీ వేగా

తృతీయప్రణాళిక పూర్వార్థంలో విద్యావ్యాప్తి

—ప్రణాళికా సంఘం సంతృప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16:- తృతీయప్రణాళిక పూర్వార్థంలో సాధారణవిద్యలు, సాంకేతిక విద్యలు సంతృప్తికరంగా అభివృద్ధిచెందినట్లు ప్రణాళికాసంఘం వారు సంతృప్తిచెందుతున్నారు.

అయితే ఇందువల్ల ప్రణాళిక లక్ష్యాలు అనుకున్నదానికన్నా వీనుముగిరి సాధింపబడినా, బడులలో విద్యార్థులద్దీ అధికమైందనీ, విద్యార్థులు-అధ్యాపకుల నిష్పత్తి సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయనీ ప్రణాళికాసంఘంవారు ఆందోళనగూడా చెందుతున్నారు.

సాంకేతిక విద్యావ్యవస్థలలోనేగాక, మాధ్యమాలలోను కాలేజీలలోను విజ్ఞానశాస్త్రాధ్యాపకుల కొరత ఏర్పడుతున్నదిగనుక, వచ్చేరెండు ఏళ్లలోను రాష్ట్రాలు ఈ విషయంలో శ్రద్ధ వహించి, విద్యాప్రమాణాలు తగ్గకుండా వుండే విధంగా తగు ఏర్పాటులుచేయడం అవసరమని ప్రణాళికాసంఘంవారు భావిస్తున్నారు.

ప్రాథమిక విద్యారంగంలో తృతీయప్రణాళిక అంతానికి 6—11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలలో 76.4 శాతం రెండు పూటలకు రాగలరని అంచనా చేసుకున్నారు. కాని ఖర్చునకు అంచనాకు మించి విద్యార్థులు చదువులకు ఎక్కువగా వస్తున్నట్లు తేలుతున్నది. అంతేగాక మిడిల్ స్కూళ్లు, హైస్కూళ్లు, హైయర్ సెకండరీ స్కూళ్లలో గూడా రద్దీ అధికం కాగల లక్షణాలు కన్పిస్తున్నాయి.

సాంకేతిక విద్యావంస్థల్లోను, డిప్ల

కాంగ్రెసు పతనానికి సోషలిస్టుల పథకం

విలేఖరుల గోష్ఠిలో డాక్టరు లోహియా వివరణ

మద్రాసు, అక్టోబర్ 15:

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాం మనోహర్ లోహియా నేడు పత్రికాప్రతినిధుల సమావేశంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించుటకు ఒక 'ఐక్య సంఘటనే' గాక స్రతి పక్షాల 'సమష్టిసంఘటనల' పరంపర ఏర్పడగలదని అన్నారు.

ఇందుకు డాక్టర్ లోహియా చేస్తున్న వాదము, చూపిస్తున్న ప్రరిపక్తి ఈ విధంగా వున్నది. దేశంలో రిపబ్లికన్‌పార్టీ, వర్కర్సు పెజంట్సుపార్టీ, పి. ఎస్. పి, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, ఫార్వర్డుబ్లాకు, సోషలిస్టు పార్టీలకు సోషలిస్టు కార్యాచరణలో ఏకవాక్యత వున్నదని, కాంగ్రెసు చెపుతున్న సోషలిజం పట్టి వాచారంభణం మాత్రమేనని కాబట్టి తమ పైనపేర్కొన్న పార్టీలన్నీ కాంగ్రెసుకు వ్యతిరేకముగా కలసి పనిచేసే సావకాశము వుందని డాక్టరు లోహియా తెలియజేశారు.

'వాచారంభణ సోషలిజం' లక్ష్యము జనములో తరగతిని పైకి తీసుకొని రావడమేనని డాక్టరు లోహియా విశదంచేశారు.

ప్రస్తుతము పి. ఎస్. పి. ఏరకము సోషలిజమును అనుసరించాలా అని ఆలోచిస్తున్నది. అనతికాలంలో ఏదో ఒకటి సంభవించవచ్చును.

ఏకాభిప్రాయం గల పార్టీలు విలీనము గావాలని తాము చేసిన సూచన ఫలితముగా కాంగ్రెసుకు సముఖంగా ప్రతికక్షాలు చీలిపోగూడదని సోషలిస్టు నాయకుడు మస్పష్టము చేశారు. ఈ ఐక్యత స్వతంత్రపార్టీ, జనసంఘంలాంటి పార్టీలతో సమిష్టి చర్యకు దారితీస్తుంగా వుండాలన్నారు.

అయితే, కార్యరంగాలు భిన్నము గావచ్చు. ఉదాహరణకు భాషవిషయంలో ఇంగ్లీషు వుండాలనే స్వతంత్రపార్టీతో సమిష్టి చర్య సాధ్యంగాకపోయినా అవినీతిని అధికార ప్రాబల్యమును ఎదిరించవచ్చును.

"కమ్యూనిస్టుపార్టీలో ప్రత్యర్థులను గూడా ఐక్యసంఘటన పార్టీలలో చేర్చాను. మిగిలినవారు దాదాపు కాంగ్రెస్‌లో భాగముగానే వుంటున్నారు.

కాంగ్రెస్, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. ఇతర పార్టీలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఓట్లు చీలిపోకుండా అంగీకారానికి రావాలి.

ఈ విధంగా 1067. ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించదలచాను. అయితేలద్ అంత సులభమైనపనిగాదని తెలుసు. అనేక విందులు జరుగుతూ వుంటాయి. అందులో కాంగ్రెస్ ఓటమి ఒకసింత కాకూడదు" అని డాక్టర్ లోహియా చెప్పారు.

సమ్యూనిస్టులతో ప్రత్యర్థులను పెకింగ్ సానుభూతిపరులుగా తమ భావించడము లేదంటూ కాంగ్రెసులోని పెకింగ్ అనుకూలశక్తులు ఎక్కువగా వుండవుండవచ్చునిఅన్నారు హిమాయం పరిహద్దులో నిరుడు సంభవించిన వివాదాలకు ఈ శక్తులే కారణమై వుండవచ్చని కూడా ఆయన అన్నారు.

"రక్షణ లేకపోటానికి ద్రోహము ఒక కారణముగావచ్చని ఇటీవల వరకు అనుకుంటూ వుండేవాడిని ఇప్పుడు అంత నమ్మకంలేదు నాకు.

మద్రాస్‌లో డి. యం. కె. పట్ల వ్యతిరేకముకూడా పెద్దగామారింది. సంవత్సరము క్రిందటివరకు జాతీయ సమైక్యత విషయంలో తమిళనాడు కాంగ్రెసును ఆదరించేవాడిని. ఇక అపనిభేయను. డి. యం. కె ప్రచారాన్ని ఎదుర్కొనుటకు తమిళనాడు కాంగ్రెసు ఏమీ చేయలేదు.

దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఏ శక్తినైనా ప్రజల సహకారంతో అణచి వేయవలసివుంది. కులము, భాష, ప్రాంతీయాభివృద్ధి గూర్చి చర్చించి నిర్ణయించాలి. ఈ సందర్భమున ఇంగ్లీషు విషయంలో నిర్దుష్టమైన విధానము అవలంబించాలి. అది. ఇంగ్లీషుపోవాలి. ఇతర భాషలు గూర్చి తరువాత ఆలోచించుకోవచ్చును అని డాక్టర్ లోహియా అన్నారు.

డాక్టరు లోహియా దేశాన్ని స్థూలంగా రెండుగా విభజించి బెంగాల్, మద్రాస్, కేరళ, బొంబాయిలాంటి కోస్తారాష్ట్రాలు ఇంగ్లీషు కేంద్రాలుగాను, లోపట్టు ప్రాంతాలు హిందీ కేంద్రాలుగా వున్నాయన్నారు. కోస్తాజిల్లాల వారు తమభాషలతో ఒకభాష గూర్చి అంగీకారానికి వస్తే దానిని జాతీయ భాషగా అంగీకరించ జేయిస్తారు ని 20 కోట్ల హిందీమాట్లాడేవారి తరపున హామీ ఇస్తున్నామన్నారు.

రక్షణలతో హిందీని ఆమోదించడము మరొకమార్గము మొదటివదేళ్లు హిందీ మాట్లాడేవారికి గెజెటెడ్ పదవులు మినహాయింపు ఒక్కరక్షణగా వుండవచ్చు. శాశ్వత పరిష్కారమార్గముగా జనభానుబట్టి ప్రభుత్వ ఉద్యోగాలను లేటాయించుకోవచ్చు" అని అన్నారు.

"హిందీ ఆధిపత్యము" అనే నినాదము నిరాధారమైనదనటూ తమిళనాడులో ప్రతి కిస్సు ఆదాయం రు 400 అయితే ఉత్తర ప్రదేశ్‌లో 200 లే వని డాక్టరు లోహియా చెప్పారు. అధిపత్యమనేదివుంటే పరిస్థితి ఇల్లా వుండదని అన్నారు.

ఇంగ్లీషులేకపోతే ఈ గోష్ఠి ఇంత సాఫీగా జరిగేదా అని అనగా "ఏదోవిధంగా జరిగివుండేది" అని డాక్టరు లోహియా చెప్పారు.

ఢిల్లీనుండి పరిపాలనను కోస్తాప్రాంతాల్లో ఇంగ్లీషులోను, మధ్యప్రాంతాలలో హిందీలోను జరపడము జాతీయభాషా సమస్య పరిష్కారము కు సులభమార్గమని సూచించారు.

బంగ్లాదేశువారి భాషాభిప్రాయములు ఏమి లేవా ఏమిటని అడుగగా లేదన్నారు. హిందీ ప్రాంతాలలో ఇంగ్లీషు వుండదని అల్లాగే ఇంగ్లీషు ప్రాంతములో హిందీ వుండదని సోషలిస్టునాయకుడు చెప్పారు.

సోషలిజం పేరులో నియంత్రత్వము ధోరణి ప్రదర్శిత మౌతోందని శ్రీ నెహ్రూ సమర్థగూర్చి అడుగగా "సోషలిస్టు నినాదాలు ఫాసిస్టు దృక్పథము ప్రదర్శనకో నెహ్రూకు మించిన సిద్ధహస్తులు మరొకరు లేరు అని "డాక్టరు లోహియాఅన్నారు. [వణాళికా సంఘంగూర్చి ఇటీవల నెహ్రూ చేసిన వ్యాఖ్యానమే ఇందుకు నిదర్శనమని అన్నారు.

"ప్రణాళికాసంఘంవారి సృష్టియే. ప్రత్యామ్నాయ ప్రభుత్వంగా పెరగనిచ్చారు. ఇప్పుడు విమర్శించడం ప్రారంభించారు. ఆసియా ఆఫ్రికా రాజ్యాలలో అనుసరిస్తున్న వింత పద్ధతి ఇది. ఈ రాజ్యాలలో ప్రభుత్వ నాయకుడే ప్రతిపక్షనాయకునిపాత్రకూడా వహిస్తూ వుంటాడు" అని డా. లోహియా చెప్పారు.

ప్రాథమికోపాధ్యాయుల గృహవసతికి రు10కోట్లు

భారతప్రభుత్వం నిర్ణయానికి కృతజ్ఞత

హైదరాబాద్, అక్టోబరు 15: అఖిల భారత ప్రాథమికోపాధ్యాయుల సమాఖ్య నగర విభాగము కార్యవర్గం ప్రాథమికోపాధ్యాయుల గృహనిర్మాణపథకమునకు రు, 10 కోట్లు కేటాయించాలని నిశ్చయించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ ఒక తీర్మానమ:చేశారు.

అవ్వలు తిర్చుకొనుటకుగాను ఆరువేలల జీతము బోనసుగా ఇవ్వాలని రాష్ట్ర ఉపాధ్యాయసమితిచేసిన ప్రతిపాదనకు కార్యవర్గము పూర్తి మద్దతు తెలియజేసింది.

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధసమస్యలుగూర్చి-ఉద్యోగ పరిస్థితులు గూర్చికూడా కార్యవర్గము తీర్మానాలుచేసింది.

అనుబంధకశాఖల అధ్యక్షులసంఘం కార్యనిర్వాహకులతోగూడిన ఒక రాయబారవర్గము శనివారంనాడు శ్రీ సయ్యద్‌అలీ అక్బర్ నాయకత్వమున ముఖ్యమంత్రివద్దకు రాయబారంవెళ్లి ఈ కళాశాలల్లోని లెక్చరర్లు ఉద్యోగవిరస్థితులుగూర్చి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

పరిశీలించి అవసరమైన చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

కరవుభత్యం హెచ్చించాలి

నిర్నటితో ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయ సమితి కార్యవర్గ సమావేశంలో ఉద్యోగులందరికి కరవుభత్యము రు 10 లు హెచ్చించాలనే కోరికను పునరుద్ఘాటించారు. ఉద్యోగులసంఘాలు ప్రారంభించే సమష్టి కార్యక్రమమును బలపరుస్తామని హామీ ఇచ్చారు. సమావేశానికి శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. వరిషత్ సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారితోసహా తెలంగాణాజిల్లా లన్నిటినుండి సభ్యులు హాజరయ్యారు.

తక్కువజీతం పనిచేస్తున్నవారికి అవ్వలు తీర్చుకునేందుకుగాను ఆరువేలజీతము ఉచితంగా ఇప్పించాలనికూడా కార్యవర్గము కోరింది.

ఇంగ్లీషులో ఒక త్రైమాసిక పత్రికను ప్రచురించాలని నిశ్చయించారు.

శ్రీ వి. వి. రత్నం కన్వీనరుగా సైన్సు మాస్టర్లసంఘంకూడా ఏర్పాటుయింది.

ప్రారంభంలో కార్యదర్శి నివేదికను, జమాఖర్చులను ఆమోదించారు. కార్యదర్శి శ్రీ పి. అంజనేయులు పందనసమర్పణతో సమావేశం ముగిసింది.



పశ్చిమజర్మనీ మంత్రివర్గం తుదినమావేశానికి (అక్టోబర్ 9) ఛాన్సలర్ అడెనోవర్ అధ్యక్షత వహించినప్పటి చిత్రం. దీనిలో ఎడమవైపుమధ్యభాగంలో పదవీవిరమణచేసిన అడినోవర్‌ను, కొత్తఛాన్సలర్‌గా ఎన్నికఅయిన డా॥ ఎర్హార్డ్‌ను చూడవచ్చు. —యు. పి. ఐ.]

"కాంగ్రెసునుప్రజా సేవ పార్టీగా చేద్దాం"

కాంగ్రెసువాదులకు శ్రీ సంజీవయ్య ఉద్బోధ: 'నిబంధనావళి సవరణ కృషి

(స్వకీయ విలేఖరి)

బెంగుళూర్, అక్టోబర్ 16: కాంగ్రెసువాదులు కాంగ్రెసు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ప్రసంగాలుచేయడం వింటున్నాము. కాంగ్రెసువాదులు కాంగ్రెసు సిద్ధాంతాలను విమర్శించడాన్ని సహించడము నాకు అసాధ్యమైంది. కాంగ్రెసువాదులు కాంగ్రెసు సిద్ధాంతాలను, విధానాన్ని అర్థంచేసుకోవడం అవసరం అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఇక్కడ వాక్కి వక్కాణించారు.

కాంగ్రెసు భవనంలో కాంగ్రెసు కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య ఇంకా యిలా అన్నారు: "మన పొరపాట్లను తెలుసుకొని సరిదిద్దుకుందాము. కాంగ్రెసు పార్టీని పూర్వంవలె ప్రజలకు దేశానికి సేవ చేసేపార్టీగా చేద్దాము."

కామరాజు పథకం

"మైసూరులో కామరాజపథకము త్వరలో అమలుజరుపబడుతుందని ఆశిస్తున్నాను. శ్రీ కామరాజు కాంగ్రెసు అధ్యక్షులవుతున్నందుకు నాకు చాలా సంతోషము. కోట్ల ప్రజల ఆర్థిక దారిద్ర్య నిర్మూలనకుగాను స్వాతంత్ర్యపోరాటకాలమునాటి సేవా, త్యాగ నిరతి భావాన్ని పునరుజ్జీవింపజేయడానికి శ్రీ కామరాజకంటే తగిన వారెవరు? స్వాతంత్ర్యసంగరము ఉన్నత పదవులలోకి వెళ్లినవారికి ప్రజలను కలుసుకోవడానికి, కాంగ్రెసు లక్ష్యమైన సామ్యవాదసమాజ స్థాపనకు పిలుగక్కున్నది. ఇందుకు కృషి చేసేందుకు నేడు కామరాజపథకం ఆ అవకాశాన్ని కల్పించింది. మన పొరపాట్లను తెలుసుకొని, సరిదిద్దుకొని కాంగ్రెసును ప్రజా ఉద్యమంగా చేదాము."

కాంగ్రెస్ నిబంధనావళికి సవరణలు

"కాంగ్రెసు సంస్థలోని కొన్ని లోపాలను తొలగించేస్థాయి, కాంగ్రెసు వాదులు కాంగ్రెసు నిబంధనావళిపై తమ దృష్టిని మరల్చి తగు సవరణలను సూచించాలి. కాంగ్రెసు నిబంధనావళి సక్రమంగా లేకపోతే, కాంగ్రెసువాదుల వైఖరి స్పష్టంగా నిర్వచించబడకపోతే కాంగ్రెసు సంస్థను నడపటం కష్టమైపోతుంది.

కాంగ్రెసు నిబంధనావళిని సవరించే విషయాన్ని చూచేందుకు ఒక సంఘం నియమించబడినది. భువనేశ్వర్ సమావేశములో సవరణలు చర్చకువస్తాయి."

సామ్యవాద సమాజస్థాపన, దేశ ప్రజల సంక్షేమము, ప్రపంచంలో శాంతి నెలకొల్పడము కాంగ్రెసుసంస్థ లక్ష్యాలు. ఈ లక్ష్యాలు సాధించేందుకు మనమెంతవరకు కృషిచేశాము? కాంగ్రెసువాదులు కొన్ని పొరపాట్లు చేసినట్లు వింటున్నాము. ఈ పొరపాట్లకు కాంగ్రెసు నిబంధనావళి ఎంతవరకు కారణము? అన్న విషయాన్ని పరిశీలించవలసి వున్నది. ఈ విషయాన్ని కాంగ్రెసు కార్యవర్గము పరిశీలిస్తుంది. ఈ పొరపాట్లను సరిదిద్దుకునేందుకు కాంగ్రెసు నిబంధనావళి ఎంతవరకు సవరించబడాలి? అనేవిషయాన్ని పరిశీలించేందుకు కార్యవర్గము ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

వచ్చిన ఫిర్యాదులలో బూటకపు సభ్యత్వాన్ని ఉదాహరణగా తీసుకుందాము. సభ్యులుగా పేర్లు దాఖలా అయినవారికి వారు కాంగ్రెసు సభ్యులమనే సంగతికూడా తెలిసి వుండని నందర్భాలుకూడా వున్నవి. డబ్బుగల వ్యక్తి దరభాస్కు ఫారాలను నింపి సులువుగా కాంగ్రెసుసంస్థకు పంపవచ్చు. కొందరు వ్యక్తులపేర్లు రెండుమూడు గ్రామాల వారి పేర్లలో వుండటముకూడా సంభవించినది.

కాంగ్రెసును విమర్శించే కాంగ్రెసువాదులు బహిరంగంగా కాంగ్రెసు అంగీకరించిన ప్రతిపదిక విధానానికి వ్యతిరేకంగా మాట్లాడరాదు. పార్టీ లోనే రహస్య సమావేశాలు జరిపి చర్చించుకోవచ్చు."

మైసూరు మంత్రుల సంఖ్యతగ్గింపు

27 మంది మంత్రులుగల మైసూరు మంత్రివర్గము 20 మందికి తగ్గించబడుతుందని, ఈవిషయమై అధిష్టాన వర్గము ముఖ్యమంత్రికి వ్రాసిందని, ప్రతిపక్షాలలోను-కాంగ్రెసు పార్టీలో ముఖ్యులేకుండా చూచే నిమిత్తము ఒక సమన్వయ సంఘము నియమించబడుతుందని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

అంతకు ముందు కాంగ్రెసు అధ్యక్షులు నగరపాలకసంఘంలోను, ధాన్యం వ్యాపారుల సమావేశంలోను ఉపన్యసించారు.

మంత్రులసంఖ్యను తగ్గించవలసిందిగా మహారాష్ట్రముఖ్యమంత్రికి కూడా అధిష్టాన వర్గం వ్రాసిందని శ్రీ సంజీవయ్య తెల్పారు.

డా॥ సూర్యలింగం

శ్రీకాకుళం పురపాలకసంఘం అధ్యక్షుడుగా ఎన్నిక అయినారు. జిల్లా వైద్యసంఘం అధ్యక్షులు కూడా.

దేశమంతటా కుటుంబ నియంత్రణ కేంద్రాలు

ఏర్పాటుకు ప్రతిపాదన: డా॥ రాజు వివరణ

బెంగుళూరు, అక్టోబరు 16: దేశమంతటా కుటుంబ నియంత్రణ కేంద్రాలను లేక ఆస్పత్రులను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించబడినదని కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి డా. డి. ఎస్. రాజు నేడిక్కడ చెప్పారు.

పత్రికా విలేఖరులసమావేశములో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ఎక్కువగా అమలు జరిపే నిమిత్తము కొన్ని గ్రామాలకు కొందరు వలంటీర్లనొప్పగల నియోగించలనికూడా ప్రతిపాదింపబడినదని డా. రాజు చెప్పారు. "కుటుంబనియంత్రణను ప్రోత్సహించే నిమిత్తం సబ్సిడీరూపేణా సాంఘిక సంక్షేమసంస్థలకు ప్రతినిటా రు 1½ కోట్లు కేంద్రప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. గత రెండేండ్లలో దాదాపు 10 లక్షలమంది సంతానోత్పత్తిని నిరోధకచికిత్సను చేయించుకున్నారు.

ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పథకాల అమలు అభివృద్ధి ప్రోత్సాహకరంగానున్నది. ఇదేవిధంగా ముందుముందుగూడా కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు జరిగితే వచ్చే 3 రలాబ్దాలలో భారతజనాభా 65-70 కోట్లు మాత్రమే వుండేట్లు చూడటము సాధ్యమవుతుంది. ఈ శతాబ్దం ఆఖరుకు దేశంలో 90 కోట్ల జనాభా వుంటుందని అంచనా చేయబడినది" అని డా. రాజు చెప్పారు

కుటుంబనియంత్రణ కార్యక్రమంతాలూకు 'మదింపు-ప్రణాళిక' సంఘం అధ్యక్షుడుగా డా. రాజు కుటుంబనియంత్రణ పథకాలకు సంబంధించిన వివిధ సమస్యలను పరిశీలించే నిమిత్తం ప్రస్తుతము మైసూరులో పర్యటిస్తున్నారు.

కస్తూర్బా గాంధీ స్మారక నిధిశాఖ నిర్వహణ

శ్రీమతి బి. దమయంతికి పప్పగింత

హైదరాబాద్, అక్టోబర్ 15: శ్రీమతి జ్ఞానకుమారి హెడా నేడు కస్తూర్బా గాంధీ స్మారకనిధి హైదరాబాద్ విభాగము నిర్వహణ బాధ్యతను కృష్ణాజిల్లా, తిరువూరుకు చెందిన శ్రీమతి బి. దమయంతీదేవికి అప్పగించారు.

1945 లో నిధి ఏర్పడినప్పటినుండి శ్రీమతి హెడాకు ఈనిధితో సంబంధము వుంది. తమ ఇంటిపద్ద శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షతను జరిగిన సమావేశంలో శ్రీమతి హెడా, శ్రీమతి దమయంతిని నిధి శ్రేయోభిలాషులకు, సానుభూతి పరులకు పరిచయం చేశారు.

కాకినాడ, అక్టోబర్ 16: పాలిట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె పరమేశ్వరన్‌నాయర్ (బడగాద) గురరాత్రి పిస్తోలు గుళ్లదెబ్బలతో మరణించారు. ఆ పిస్తోలు గూడా ప్రక్కనే పారిపింది. కుటుంబం ఇబ్బందులు పడలేక దాను ఆత్మహత్య చేసుకున్నట్లు అయన ఒక ఉత్తరం వ్రాసి పెట్టినట్లు తెలుస్తున్నది.



అమెరికానుంచి వచ్చిన ఫుల్‌బ్రైట్, ప్రొఫెసర్ డా॥ జె. ఎడ్వర్డ్ డిక్స్సు మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో ప్రిన్సిపాల్ డా॥ చంద్రదేవసేన్‌తోను, అర్థశాఖ అధినేత డా॥ సి. టి. కురియన్‌తోను, కెమిస్ట్రీ ప్రొఫెసర్ డా॥ అనంతకృష్ణన్‌తోను ముచ్చటిస్తున్నప్పటి చిత్రం.

రష్యాపట్ల పశ్చిమజర్మనీ వైఖరిమారే అవకాశం

డా॥ అడినోవర్ పదవీ విరమణం ఫలితం: బాన్ చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభం

లండన్, అక్టోబరు 15: యుద్ధానంతరం పశ్చిమ జర్మనీలో డా. కాన్రాడ్ అడినోవర్ ఆధిపత్యం ఎంత సంపూర్ణంగా కొనసాగిందంటే, ఈనాడు ఆయన పదవీ విరమణం చేయటంతో ఒక యుగం అంతరించిందని అంతా భావిస్తున్నారు. ఆయన పరిపాలనపై చరిత్రకారులు తుదకు ఇచ్చే తీర్పు ఎలాఉన్నా, ఆయన సాధించిన మహత్తర విజయాన్ని తగ్గించి అంచనా వేసే ధోరణి ఈనాడు ఆయన శత్రువులలో కూడా కనిపించటం లేదు.

డా. అడినోవర్ 1949 లో అధికారంలోకివచ్చారు. అప్పటికే ఆయన వయస్సు, ఇప్పటి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ వయస్సు కన్న మూడేళ్లు ఎక్కువ. యుద్ధమూలంగా ఛిన్నాభిన్నమై, కరువుకాటకాలతో సతమతమవుతున్న జర్మనీ ఆయన అదుపు ఆజ్ఞలలో సందడితో వెల్లివిరిసి, ఆత్మ విశ్వాసాన్ని పుంజుకుని సిరిసంపదలుకల ప్రజాస్వామిక దేశంగా పరివర్తనంచెంది, పాశ్చాత్య రాజ్యాలలో సరిసమానమైనహోదా పొందింది.

అయితే జర్మనీ ఏకీకరణ సమస్యమాత్రం 14 ఏళ్ల క్రితం ఎట్లా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది. ఆ సమస్య పరిష్కారంకాకుండానే డా. అడినోవర్ పదవీ విరమణం చేస్తున్నారు. పైపెచ్చు దానిని పరిష్కరించేందుకు ఆయన రూపొందించిన సూత్రం రష్యాతో నిక్కచ్చిగా వ్యవహరించటం, బలప్రయోగం మీద ఆధారపడటం — ఈనాడు జర్మనీలోనూ, విదేశాలలోనూ కూడా విరివిగా తిరస్కరింపబడటం విశేషం.

డా॥ అడినోవర్ అధికార పూర్వకమైన ధోరణి, సోవియెట్ యూనియన్ పట్ల ఆయన ప్రదర్శించే నిక్కచ్చి వైఖరి నిజానికి ఆయన హోదాను చాలావరకూ బలహీన పరచాయి. ఇప్పటికైనా ఆయన నిష్కర్షమీద తన వైఖరిని మార్చుకుంటే సంతృప్తి, బెడద తీరిందన్నభావం వ్యక్తమవుతున్నాయి. రాజకీయాలనుంచి మర్యాదగా తప్పుకోవడమే ఆయన తమ దేశానికి ఇప్పుడు చేయదగుసేవ అని, ఆయన అనుయాయులలో కొందరు అంటున్నప్పటికీ, అవని ఆయన చేస్తారనడానికి తగు సూచనలేవీ కనిపించటం లేదు. 87 ఏళ్ల వయస్సువచ్చినా, శారీరకంగానూ, మానసికంగానూ కూడా ఆయన ఇంకా సమర్థులుకానే ఉన్నారు. తెలివెనుక ఉండి ఇక మీదటకూడా జర్మన్ రాజకీయాలను నడుపదలచామని ఆయన స్పష్టంగా చెయ్యనే చేశారు.

గత వదిమడిపోనుర్‌జులుగా తమ గౌరవార్థం దేశవ్యాప్తంగా ఏర్పాటు అవుతున్న "వీడ్కోలు" సభలకు డా. అడినోవర్ హాజరు అవుతున్నప్పటికీ, తమ పదవికి వారసుడు కానున్న డా. ఎర్హార్డ్‌నుగూర్చి ఒక్కసారి అయినా స్నేహపూర్వకమైన ప్రస్తావనచెయ్యలేదు. సూచనప్రకారానికి తమ సంపూర్ణ సహకారం లభిస్తుందని సూచించే ఒక్కమాట అయినా అనలేదు.

డా. ఎర్హార్డ్ విదేశాంగమంత్రి శ్రీ స్కోరోవ్‌గ్ అనుసరించే విధానాలు డా. ఎడినోవర్ విధానాలంత నిక్కచ్చిగా ఉండవని ప్రతీతి. అందువల్ల వారు అలాంటి విధానాలు అనుసరించకుండా ఆయన తమ యాజమ్యములకుబడిని, అధికారాన్ని వినియోగించగలరని ఆశించవచ్చు.

మాజీ జేంగమంత్రి శ్రీ బ్రెన్‌టానో, మాజీ రక్షణమంత్రి శ్రీ స్ట్రాస్ వంటి హేమా హేమీలు సభా క్రిస్టియన్ డెమోక్రాట్లలో డా. అడినోవర్‌కు అండ ఉన్నది వారినందరినీ డా॥ ఎర్హార్డ్ ప్రతిఘటించగలుగుతారో, లేక వారిచేతుల్లో కీలుబొమ్మ అయిపోతారో చూడవలసిఉంది. ఏమైనప్పటికీ జర్మన్ రాజకీయాలు గంద్రగోళానికి, సంక్షోభానికి గురి అయ్యే అవకాశం కనిపిస్తోంది. నిరాశావాదులైన పరిశీలకులు కొందరు అప్పుడే ఈ నూతన పరిణామాలను 1920 దశాబ్దంనాటి వీమర్ రిపబ్లిక్‌తో పోలుస్తున్నారు. అనాడు రాజకీయంగా అస్థిరమైన పరిస్థితిఉండేది ప్రభుత్వాలు పడేవే మారేవి.

దక్షిణాఫ్రికాలో జాతివివక్షత

వెర్‌వోర్డ్ వైఖరిలో మార్పు శూన్యం

ప్రిటోరియా, అక్టోబర్ 15: సమితిలో తమ వివక్షణవిధానం తీవ్రంగావిమర్శించబడినా, దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం ఆ విధానాన్ని మార్చుకునే ఎత్తు కన్పించడంలేదు.

సమితిలో చర్చ అనంతరం, ఈ విధానాన్ని గూర్చి వెర్‌వోర్డ్ మంత్రివర్గం చర్చించింది. కాని ఆ ప్రభుత్వం వైఖరిలో ఎటువంటి మార్పుగాని వచ్చినట్లు కన్పించడం లేదని అభిజ్ఞులు అంటున్నారు.

నిషేధంపై అమెరికా రష్యాల ఏకీభావం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 15: అంతరిక్షంలో అణ్వస్త్ర ప్రయోగాల నిషేధాన్ని గూర్చి సమితి ఏర్పాటు చేయ్యడంపై అమెరికా రష్యాలమధ్య ఏకీభావం కుదిరింది.

ఇందుకు తగినట్లు వచ్చిన ముసాయిదాతీర్మానానికి ఈ ఉభయరాజ్యాలు ఆమోదము నేడు లభించింది.

ఈ తీర్మానాన్ని సమితి నిరాయుధీకరణ సంఘం సభ్యులందరూ కలసి రాజకీయ సంఘంలో ప్రవేశపెట్టారు. మెక్సికో దీనిని ఆసంఘంలో ప్రతిపాదించింది.

భారత్‌కు బ్రిటన్ ఋణసహాయం

రు 5.23 కోట్లకు వప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: బ్రిటిష్ ప్రభుత్వమునుండి భారత్‌కు రు5.23 కోట్ల ఋణముకు సంబంధించిన వప్పందంపై నేడు ఇక్కడ సంతకాలు రిజిగాయి.

విదేశీ ద్రవ్యపరిస్థితి ఫలితముగా నష్టమైనదిగా మిత్రము బ్రిటన్‌మీద ఆధారపడిన భారతీయ పుత్పత్తిదార్ల సామర్థ్యమును పెంపొందించుటకు ఈ ఋణమును వినియోగిస్తారు.

ఇటీవల పారిస్, వాషింగ్టన్‌లలో జరిగిన ఋణదాతల సమావేశములో ఇన్వెస్టుమెంటు కన్సార్టియం, అంగీకరించిన మొత్తములో ఈ ఋణముకూడా చేరివుటుంది.

ఒప్పందముపై బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్‌బాత్ ఆర్థిక మంత్రిత్వశాఖలో అదనపు కార్యదర్శి శ్రీ పి. గోవిందన్ నాయర్ సంతకాలుచేశారు.

బ్రిటన్ ఇచ్చిన ఈ అప్పును 25 సంవత్సరాలలో తీర్చాలి. మొదటి వాయిదా మొదటి 7 సంవత్సరాల అనంతరంగాని ప్రారంభం కాదు. ఈ 7 సంవత్సరాలు వడ్డీ గూడా వుండదు.

భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధికి ఈ మొత్తాన్ని వినియోగిస్తారు. ఇందుకు అవసరమైన యంత్రాలు మొదలైన వాటి దిగుమతికి వెంట వెంటనే లైసెన్సులు ఇస్తారు. ఈ సహాయం ముఖ్యంగా సిమెంటు, వంచదార, వస్త్రాలు, విద్యుత్పరికరాలు, మోటారు కార్లు పరిశ్రమ మొదలైన పరిశ్రమల అభివృద్ధికిగాను వినియోగించబడుతుంది. యంత్ర నిర్మాణ పరిశ్రమ, బొగ్గు త్రవ్వకం యంత్రాలు, మొదలైన పెట్టుబడి సరుకులకు కావలసిన విడి సామానులను గూడా ఈ సహాయాన్ని ఉపయోగించుకొని బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకోవచ్చు.

ఈ అప్పుమీద అసలు వడ్డీ 5½ శాతం అయినప్పటికిన్నీ మొదటి ఏడు సంవత్సరాలకు వడ్డీ వుండదు గనుక, నికరం వడ్డీ దీనిమీద 100 కి పాలుకు 3½ చొప్పున చెల్లించవలసి వుంటుంది.

తృతీయ ప్రణాళిక ప్రారంభం అయిన తర్వాత ఈ అప్పుతో సహా బ్రిటన్ ఇంతవరకు భారత్‌కు 112½ మిలియన్ల-150 కోట్ల రూపాయల-పౌనుల అప్పు ఇచ్చినట్లవుతున్నది. ఈ ప్రణాళిక కాలంలో 125 మిలియన్ల పౌనులు, అనగా 166 కోట్ల 67 లక్షల రూపాయలు అప్పు ఇవ్వడానికి బ్రిటన్ అంగీకరించింది. ఇందులో ఇప్పుడు ఇచ్చిన రు.150 కోట్ల మొత్తం పోను ఇంకా 16 కోట్ల 67 లక్షల రూపాయలు ఇవ్వవలసి వున్నది. దాన్ని గూర్చి ఇప్పుడు మంతనాలు నడుస్తున్నాయి.

టునీషియాకు బిజెర్టా అప్పగింత

ట్యూనస్, అక్టోబర్ 15: 80 సంవత్సరాల ఆక్రమణ అనంతరం ఫ్రెంచి సైనికులు ఈవేళ బిజెర్టావద్దగల పెద్దనౌకావైమానికస్థావరంనుంచి ఉపసంహరించుకున్నాయి ట్యునీషియా సైనికదళాలు ప్రవేశించి దానిని స్వాధీనం చేసుకున్నాయి.

స్థానరం సింహద్వారంవద్ద జనం గుమిగూడి సంతోషంతో నృత్యం చేస్తుండగా, బిజెర్టా మళ్ళీ సంపూర్ణంగా ట్యునీషియాకు స్వాధీనమైందన్న వార్తను ఇక్కడ కాస్బాలోని తమ కార్యాలయంలో కూర్చున్న అధ్యక్షుడు శ్రీ హబీబ్ బోర్గేబాకు అందజేయటం జరిగింది.

స్థానరంవద్ద అధికారిత్యా ఎటి తరంగం జరగకపోయినా, ఫ్రెంచివారు అప్పగింత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.

దక్షిణాఫ్రికా నిర్ణయం

ప్రిటోరియా, అక్టోబరు 16: నైరోబీలో వున్న తమ దౌత్య ప్రతినిధి (కాన్సిల్ జనరల్)ని స్వదేశానికి పిలిపించివేయాలనీ అక్కడి దౌత్యకార్యాలయాన్ని మూసివేయాలనీ దక్షిణాఫ్రికా నిర్ణయించింది.

కాకినాడలో హర్తాల్

కాకినాడ, అక్టోబరు 14: లైసెన్సు పొందిన ఎలెక్ట్రికల్ వైరింగ్ కంట్రాక్టర్ల కోర్కెలపట్ల సానుభూతిగా నేడు పట్టణము లోని రేడియో అంగళ్లవాళ్లు హర్తాల్ చేశారు.

5

హిందీ విద్వాన్, భూషణ్ ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 16 : హిందీ ప్రచారసభ (హైదరాబాదు) వారు ఆగస్టులో జరిపిన విద్వాన్, భూషణ్ పరీక్షలలో శ్రేంది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

విద్వాన్

ప్రథమశ్రేణి : 178 247.

ద్వితీయశ్రేణి : 69 71 109 24 80 87 91 (271) (273) (274)

తృతీయశ్రేణి : 4 7 11 12 15 20 22 25 28 31 36 43 48 51 56 59 60 62 67 70 72 74 81 83 84 89 96 98 99 103 04 05 06 10 11 17 18 19 21 25 27 30 33 34 37 38 39 46 47 50 (151) 67 72 73 77 79 82 92 95 96 97 201 02 (210) 15 16 17 18 20 21 23 27 29 32 36 39 42 44 45 46 50 57 63 70 (277).

గమనిక : బ్రాకెట్లలో ఇచ్చిన నంబర్లు గలవారు మౌఖిక పరీక్షకు మాత్రము హాజరయ్యారు.

మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులు : 280 81 82.

గమనిక : చిత్తూరు కేంద్రం ఫలితాలు పరిశీలనలో ఉన్నవి.

భూషణ్

ప్రతిభావంతముగా ఉత్తీర్ణులయిన వారు : పేరు, నంబరు, ర్యాంకు : (1) శ్రీదామోదర్ పవని 810, I, (2) శ్రీకృష్ణచంద్ కల్చూర్ 374, II, (3) రాజకుమార్ ద్వివేది, 273, III

ప్రథమశ్రేణి : 273 374 810.

ద్వితీయశ్రేణి : 26 36 41 44 57 75 104 06 08 12 13 18 21 63 64 74 75 76 77 83 84 90 215 27 28 68 (284) 92 97 302 17 56 68 88 408 (17) 26 42 43 45 46 503 09 11 26 27 39 44 51 52 64 83 84 86 88 90 95 612 41 52 54 56 57 59 61 62 79 80 86 714 15 21 (724) 37 47 48 49 55 56 59 (775) 95 (798) 99 800 02 04 06 09 12 14 15 16 17 68.

తృతీయశ్రేణి : 1 3 6 34 37 (39) 40 48 61 62 65 76 79 80 89 90 91 100 01 10 17 23 (24) (25) (26) (27) (28) (29) (32) (33) 35 44 45 53 54 55 57 59 62 68 73 78 79 80 81 82 85 87 91 93 94 200 02 03 04 05 08 10 11 14 17 18 20 26 29 30 33 36 37 39 40 41 45 46 47 48 50 53 54 56 57 59 61 66 67 70 71 75 76 (79) (80) 81 82 83 93 94 98 303 04 08 (9) 10 15 22 24 (25) 26 30 (31) 32 35 36 40 47 48 49 52 54 58 59 60 62 69 73 75 (76) 79 (83) (86) 87 90 91 92 94 96 97 98 (400) 06(7) 13 (15) 22 24 25 27 29 30 32 33 38 44 47 48 71 73 (75) 76 82 (86) 88 89 94 95 97 500 01 02 04 05 06 07 18 19 20 21 22 23 24 25 28 (38) 40 45 47 50 59 61 65 66 67 72 73 80 89 97 98 600 02 03 04 05 06 07 11 13 (14) 20 22 23 25 26 28 34 37 38 40 46 48 49 50 51 53 55 64 66 69 70 71 75 76 78 81 82 84 92 95 96 97 99 703 (07) 10 11 13 18 (26) (28) 32 35 38 (40) 42 43 52 53 54 57 58 60 (76) (77) (78) 81 85 89 94 97 805 08 19 62 65 66 67.

గమనిక : బ్రాకెట్లలో ఇచ్చిన నంబర్లు గల అభ్యర్థులు మౌఖిక పరీక్షకు మాత్రము హాజరయ్యారు.

మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులు : 820 21 22 26 27 28 29 30 31 32 33 34 35 36 38 39 40 41 42 43 44 45 46 47 48 51 52 53 54 55 56 57 58 59 61 64 69.

గమనిక : చిత్తూరు కేంద్రం పరీక్షా ఫలితాలు ఆపివేయబడినవి.



బ్రెజిల్ వాణిజ్య ప్రతినిధివర్గం మంత్రి శ్రీ మారియో గ్యుమారియోస్ (ఎడమనుంచి మూడవవారు) నాయకత్వాన ఢిల్లీకివచ్చి అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షాను కలుసుకున్నారు.

రోగులకు సంకేతం

అపస్మారక స్థితిలోకానీ మాటరాని స్థితిలోకాని ఉన్న వ్యక్తికి ప్రథమ చికిత్సచేసేటప్పుడు ఆవ్యక్తి శరీరస్థితి ప్రత్యేక శ్రద్ధను చికిత్సను కోరుతున్నట్టు సూచించే దేశవ్యాప్తమైన ఒక సంకేతాన్ని అమెరికా వైద్యసంఘంవారు ప్రవేశపెట్టారు. ఈ విషయాన్ని అమెరికన్ పత్రిక 'ది ఫార్మాక్యూటికల్ జర్నల్' తెల్పింది.

ఈ సంకేతాన్ని మణికట్టు, ముడుకు లేక మెడలోకాని ప్రదర్శిస్తారు. అతిమూత్ర వ్యాధితో బాధపడుతున్నవారికి, ఎలర్జీ ఉన్నవారికి, ముఖ్యంగా పెన్సిలిన్, తదితర వంటి—బయోటిక్స్ పడని రోగులకు ఈ సంకేతాలను ప్రదర్శిస్తారు. ఈ సంకేతాన్ని చూసుకుని అత్యవసర పరిస్థితిలో వారికి ప్రాణపాయాన్ని కూడితెచ్చే మందులనువాడకుండా తగు చికిత్సను జరుపవచ్చును.

నిరాయుధీకరణపై చర్చకు ప్రాధాన్యం

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబర్ 15: ప్రపంచ ప్రధానసమస్యలపై చర్చలో నిరాయుధీకరణకు అధిక ప్రాధాన్యమిచ్చేందుకు ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రధాన రాజకీయ సంఘం నేడు నిర్ణయించింది.

మొత్తం ఏడు అంశాలకు అధిక ప్రాధాన్యమిచ్చేందుకు నిర్ణయించింది. వాటిలో ఐదు ఆయుధ విసర్జనకు సంబంధించినట్టివి. తక్కిన రెండింటిలో ఒకటి కొరియాకు సంబంధించినట్టిది; రెండవది ఐరోపా రాజ్యాల మధ్య సంబంధాలు అభివృద్ధిపరచాలనే రుమేనియా ప్రతిపాదన.

రైతులకు ఎరువులు

పంచాయతీరాజ్య నిర్వాహకుల మహాసభ నిర్ణయాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16 : రైతులకు ఎరువులు బాగా అందుబాటులో వుండేటట్లు చేయాలనీ, అందుకు ప్రతిగ్రామ సేవకుని కార్యరంగంలోనూ ఒక గిడ్డంగి వుండేటట్లు చూడాలనీ, సహకార సంఘాలు ఎరువులే 'ఋణంగా' ఇచ్చే ఏర్పాటు జరగాలనీ: పంటహామీపై ఋణాలు ఇచ్చే అధికారం కేంద్ర సహకార బ్యాంకులకు ఉండాలనీ పంచాయతీ రాజ్యనిర్వాహకుల మహాసభ అభిప్రాయపడింది.

రెండురోజులపాటు జరిగిన ఈ మహాసభ నిన్న సమాప్తమయింది. అధికోత్పత్తిలక్ష్యంగా రైతుల అవసరాలను పరిశీలించి, ఆచరణసాధ్యమయిన సూచనలు చేసేందుకు మహాసభ 5 బృందాలను ఏర్పాటుచేసింది. ఆ బృందాలు చేసిన సూచనలను మహాసభ ఆమోదించింది ఆ సూచనలలో ముఖ్యమైనవి మరికొన్ని ఈ క్రింద పొందు పర్చబడినాయి : గ్రామాలకూ, సమితులకూ కావలసిన ఎరువుల అంచనా వేయటం ఇప్పుడు తృప్తికరంగానే జరుగుతున్నది. ఆ అంచనాలనే ఆధారంగా పెట్టుకోవచ్చు. ఏ సహకారసంఘానికి ఎంత వచ్చితే సౌకర్యం వుండాలనేది పంచాయతీ సమితులు అంచనా వేయవచ్చు, ఏ సంఘమైనా ఒక రైతును సభ్యుడుగా చేర్చుకొనకపోతే లేదా సభ్యుల అవసరాలను తీర్చకపోతే ఆసంఘం వారికి ఎరువులు సరఫరా చేసేందుకు సహకారసంఘాలరిజిస్ట్రారుకు అధికారం వుండాలి.

మోటుసాగు విషయంలో ఆంధ్ర ప్రాంతంలో వున్న నిబంధనలను తెలంగాణాకుకూడా వర్తించేయాలి. ఈ సాగుకు సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి.

మైనరు ఇరిగేషన్ గ్రాంటులను రెండు పని తరుణాలలో వినియోగించుకునే అవకాశం సమితులకు వుండాలి.

పశుల పెంపకాన్ని చిన్నపరిశ్రమ పథకం క్రిందికి తెచ్చి, ఆర్థికసహాయం సమకూర్చాలి.

ఆయుర్వేద, యూనాని వైద్యాలయాల నిర్వహణను సమితులకు అప్పగించాలి.

ఎలిమెంటరీ, సెకండరీ పాఠశాలను పంచాయతీరాజ్య వ్యవస్థల పరంచేసి జిల్లా విద్యా శాఖాధికారులను జిల్లా పరిషత్తుల పాలనాధికారంక్రింద వుంచాలి.

భారత్‌కు పాశ్చాత్య ఆయుధ సహాయం

పాక్ వైఖరిని అమెరికా గ్రహించినట్లు భుట్టోసూచన

లండన్, అక్టోబరు 15 : భారతదేశానికి పాశ్చాత్య లయుధసహాయాన్ని గూర్చి పాకిస్తాన్ ప్రదర్శిస్తున్న వైఖరిని అమెరికా అర్థంచేసుకున్నట్లు పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేడు ఇచ్చట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

శ్రీ భుట్టో అమెరికానుంచి నేడే ఇచ్చటకు వచ్చారు. ఇచ్చట ఆయన నాల్గురోజులపాటు వుంటారు. ఇప్పుడు ఈ ఆయుధసహాయంవల్ల ఏర్పడుతున్న పరిస్థితిని గూర్చి ఇంకా మంతనాలు సాగుతాయని ఆయన నేడు పత్రికా విలేఖరులకు తెలియజెప్పారు.

అమెరికాకు పాకిస్తాన్ వైఖరి ఏమిటో తెలిసినప్పటికీనూ, ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూడవలసివున్నది. గనుక ఈ మంతనాలను కొనసాగించడం జరుగుతున్నదన్నారు.

బ్రిటన్‌లో వుండగా శ్రీ భుట్టో తాత్కాలిక ప్రధాని శ్రీ బట్లర్‌తోను, విదేశమంత్రి శ్రీ శాండిస్‌తోను మంతనాలు సాగిస్తారు.

చైనావల్లనే రష్యాకు భయం

1955 లో క్రుశ్చేవ్ వెల్లడి అడినోవర్ ప్రకటన

బాన్, అక్టోబరు 15: చైనావల్లనే రష్యాకు ఘోరప్రమాదం సంభవించనున్నట్లు 1955 లోనే తనకు సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ చెప్పినట్లు పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా పనిచేసి, పదవి విరమణ చేస్తున్న డా॥ అడినోవర్ నేడు ఒక టెలివిజన్ గోష్ఠిలో పేర్కొన్నారు.

1955 లో డా॥ అడినోవర్ మాస్కోకు పోయి వున్నప్పుడు శ్రీ క్రుశ్చేవ్ ఆయనకు ఈమాట చెప్పారట.

ఆ కారణంచేతనే రష్యా తన ప్రాబల్యాన్ని పశ్చిమ జర్మనీకి గూడా వ్యాప్తి చెందించుకోడానికి నిశ్చయించుకున్నదని, అట్లా చేస్తే ప్రపంచంలో అమెరికా కంటే గూడా ఎక్కువశక్తి, ఎక్కువబలం రష్యాకు వస్తాయని సోవియట్ ప్రధాని భావిస్తున్నారని గూడా డా॥ అడినోవర్ వివరించారు.

"ఇందులో రష్యా విజయం పొందితే చైనా తోతగాదాలో రష్యా బలం అధికం కాగలదన్న ఆసక్తిగూడా ఇమిడివున్నది అన్నారు.

ఆయన ఇంకా ఇట్లా అన్నారు : "చైనా సమస్య రష్యాకు పెద్ద వచ్చి వెలగకాయలాగా తయారైంది. అందులోంచి బయటపడాలంటే పాశ్చాత్యదేశాలతో శాంతిని కుదుర్చుకోవాలి. నిజమైన శాంతిని కుదుర్చుకోవాలి అంటే జర్మన్ సమస్యనుగూడా పరిష్కారం చేసుకోవాలి."

అయితే రష్యాకు అమెరికా గోధుమల అమ్మకాన్ని డా॥ అడినోవర్ ఖండించారు. రష్యాకు వుమ్మకోవడమేగాని, ఇవ్వడం తెలియదన్నారు.

సమస్త్రీ పరిధిలో బ్రిటన్‌కు జనరల్ డిగాల్ పట్టుదలవల్ల స్థానం లభించకుండా పోయిందన్నమాట యదార్థంకాదని, అణ్వస్త్రసైన్యం వ్యవహారాన్నిగూర్చి మాట్లాడ్డానికి పారిస్‌కు బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ చేసినయాత్ర అందుకు కారణం అయిందని డా॥ అడినోవర్ ఈ సందర్భంలో చెప్పడిచేశారు.

అక్టోబరు 20-నే కెన్యా స్వాతంత్ర్యం

లండన్ చర్చలు విరమించిరమ్మని కెన్యాటాకు "కానూ" ఆదేశం

వైరోబీ, అక్టోబరు 15: ఈ నెల 20—నే కెన్యా స్వాతంత్ర్యం ప్రకటించవలెననీ, కనుక వెంటనే తిరిగి రావలసిందనీ లండన్లో రాజ్యాంగ సంబంధ సంప్రతింపులలో పాల్గొంటున్న ప్రధానమంత్రి జోమో కెన్యాటాకు మంత్రులూ, పార్లమెంటరీ కార్యదర్శులూ కనూ పార్లమెంటరీపార్టీ నేడు వర్తమానం పంపారు.

లండన్ సంప్రతింపులలో బ్రిటన్ కామన్వెల్త్ మంత్రి డంకన్ శాండిస్ ప్రకటన కెన్యా జాతికే అవమానకరంగా వున్నదనీ కనుక ఆ సంప్రతింపులు విరమించి వచ్చివేయవలెననీ వారు కోరారు.

బ్రిటిష్ పార్లమెంటు లాంఛనంగా స్వాతంత్ర్య ప్రదానపు బిల్లును ఆమోదించవలసిన అవసరంకూడాలేదనీ, జూలి యాభైతూ 20—నే స్వతంత్ర దినంగా ప్రకటించాలని కోరుతున్నదనికూడా వారు తెలిపారు.

శ్రీ కెన్యాటాకు ఈ విధమైన వర్తమానం వచ్చినదని తెలిసినమీదట ప్రతికూల పక్షమైన కాడూ నాయకుడు ఎన్గలా, కానూ అట్లా స్వాతంత్ర్యం ప్రకటించితే, కెన్యా ప్రభుత్వం పెద్దతిరుగుబాటును ఎదుర్కోవలసివస్తుందని బెదిరించారు. ఆయనకూడా లండన్లోనే వున్నారు.

ఈ సంవత్సరం డిసెంబరు 1, 2 న కెన్యా స్వాతంత్ర్యం పొందాలని ఇదివరకు ఏర్పాటు జరిగిన సంగతి తెలిసిందే.

అక్టోబర్ 20—వ తేదీ, మాస్ మాస్ సంస్థతో సంబంధం వున్నదనే అరోపణపై శ్రీ కెన్యాటా ప్రభృతి నాయకులను పూర్వం అరెస్టుచేసినరోజు. ఆ రోజున ఆ అరెస్టులతాలూకు 11—వ వార్షికోత్సవాన్ని, స్వాతంత్ర్యోత్సవాలనూ కలిపి జరుపుకోవాలని తానూ కోరుతున్నది.

శ్రీ కెన్యాటాతో టెలిఫోన్‌లో మాట్లాడిన మీదటే ఆ తేదీని స్వాతంత్ర్యానికి నిర్ణయించినట్లు తాత్కాలిక ప్రధాని జోసెఫ్ మురుంబీ అన్నారు.

5 భారత సంస్థలకు అమెరికా ఋణాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 : అమెరికా ప్రభుత్వం, యిందు భారతీయ సంస్థలకు మొత్తం రు 556 లక్షలఋణాలను మంజూరు చేసింది. ఈ ఒడంబడిక పత్రాలు యిటీవల సంతకాలైనాయి.

అమెరికన్ భాగస్వామ్యంవున్న యీ సంస్థలన్నీ, కాగితము, రసాయనిక ద్రవ్యాలు, టీసెల్ ఇంజన్లు, గేర్లు, కోళ్లు మొదలైన పెంపుడు పశుల ఆహారపదార్థాల ఉత్పత్తిని పెంపొందించటానికి తోడ్పడతాయి.

అమెరికా 'పబ్లిక్ లా 480' ప్రకారం భారతదేశానికి అమెరికా సమకూర్చిన వ్యవసాయసరుకుల అమ్మకాలద్వారా సేకరించిన డబ్బు మొత్తంలోనుంచి రూపాయి ఋణాలు మంజూరు చేయబడ్డట్లు అమెరికా సహకార శాఖ జారీచేసిన ప్రకటనవలన తెలుస్తున్నది.

జాతీయ ప్రాజెక్టుల నిర్మాణానంతర పరిసర దేశాలలో అత్యంత ప్రయోజనకరమైన అనేక కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. నేపాల్‌లో త్రిభువని ప్రాజెక్టు నిర్మాణానికి అది చేస్తున్న పనిని చిత్రంలో చూడవచ్చు. 'బుల్‌డోజర్' భూమిని చదునుచేస్తున్న దృశ్యం ఇది.



Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press: 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone. Madras 22244 & 21747 Hyderabad : 42703